


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 265, పేజీలు - 08

శుక్రవారం, మార్చి 13, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

# హైదరాబాద్‌లో హాలీవుడ్

## - నెట్‌ఫ్లిక్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్

- చిన్నప్పటి నుంచి నాకు సినిమాలంటే చాలా ఇష్టం
- హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ రావడం అంటే హాలీవుడ్ ఇక్కడికి వచ్చినట్టే
- నెట్‌ఫ్లిక్స్‌కు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) విశ్వ నగరంగా మారుతున్న హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి సంస్థలు క్యూ కడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో ఉన్న మౌలిక సదుపాయాలు, ప్రభుత్వాల ప్రోత్సాహకాలు, అనువైన పరిస్థితులు, మానవ వనరులు సహా ఎన్నో సౌకర్యాలు ఉన్నాయి. దీంతో ఎన్నో గ్లోబల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ బ్రాంచ్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఇక తెలంగాణ ప్రభుత్వం కూడా విదేశీ వేదికలపై హైదరాబాద్ నగరానికి ఉన్న అవకాశాలను వివరిస్తూ ఆయా కంపెనీలను ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ వచ్చింది.
ఈ సందర్భంగా నెట్‌ఫ్లిక్స్ సంస్థను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.

హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ ఆఫీస్ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుపుకుంది. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి, నెట్‌ఫ్లిక్స్ సంస్థకు హైదరాబాద్ నగరం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. అదే సమయంలో తమ ప్రభుత్వం

2లో..

# సీఈసీపై అభిశంసన

## - దేశ చరిత్రలో మొదటి సారి - 193 మంది ఎంపీల సంతకాలు?




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలనే డిమాండ్‌తో ఇండియా కూటమికి చెందిన 193 మంది ఎంపీలు సంతకాలు చేసిన నోటీసును సిద్ధం చేశారు. ఇందులో లోక్‌సభకు చెందిన 130 మంది, రాజ్యసభకు చెందిన 63 మంది ఎంపీలు ఉన్నారు. శుక్రవారం నాడు పార్లమెంటులోని ఏదో ఒక సభలో ఈ నోటీసును సమర్పించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఒక సీఈసీని తొలగించడానికి పార్లమెంటులో నోటీసు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి .

### నిబంధనల ప్రకారం..

రాజ్యాంగం ప్రకారం, ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించాలంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే ప్రక్రియనే అనుసరించాల్సి ఉంటుంది. లోక్‌సభలో కనీసం 100 మంది సభ్యులు లేదా రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యులు సంతకాలు

2లో..

# పెట్టుబడుల కోసం సీఎం చంద్రబాబు కొత్త 3సీ ఫార్ములా

## - కమిట్మెంట్, కన్విన్స్, కో-ఆపరేట్, వీటి లక్ష్యాలు ఇవే!






**అమరావతి (ప్రశ్న న్యూస్)** పెట్టుబడులు రాబట్టడం ఆయా శాఖలకు సంబంధించిన అంశంగా కాకుండా జిల్లా కలెక్టర్లు కూడా బాధ్యతగా తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు పెట్టుబడులు రాబట్టుకునేలా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లో పెట్టబుడులను రాబట్టేలా కలెక్టర్లు కమిట్మెంట్‌తో పెట్టుబడిదారులను అన్వేషించి పెట్టుబడులు పెట్టేందుకు కన్విన్స్ చేసి ముందుకు వచ్చిన వారికి పూర్తిగా కో-ఆపరేట్ చేయాలంటూ జిల్లా కలెక్టర్లకు 3సీ ఫార్ములాను సీఎం చంద్రబాబు నిర్దేశించారు. 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజున ముఖ్యమంత్రి వివిధ అంశాలపై సమీక్షించారు. పెట్టబుడి, టూరిజం శాఖలపై

2లో..

# ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ

## - విచారణ అవసరం లేదన్న సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో సుప్రీంకోర్టు విచారణ ముగిసినట్లు ప్రకటించింది. ఈ వ్యవహారంలో అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని తేల్చి చెప్పింది. ఈ కేసులో స్పీకర్ తరఫున లాయర్ చేసిన వాదనలతో సుప్రీంకోర్టు సంతృప్తి చెందింది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై బీఆర్ఎస్ పార్టీ స్పీకర్, సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ ఫిరాయింపుల పిటిషన్లపై విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని స్పీకర్?కు సుప్రీంకోర్టు గడువు విధించడంతో ఇటీవలె స్పీకర్ తన తుది నిర్ణయాన్ని వెల్లడించారు.అయితే పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్‌చిట్ ఇవ్వడంతో ఆ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న బీఆర్ఎస్

2లో..

# మరోసారి తెరపైకి ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు

## - కవితకు సీబీఐ నోటీసులు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల ఊరట లభించిందనుకున్న మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మళ్లీ చట్టపరమైన చిక్కులు మొదలయ్యాయి. ఈ కేసులో కవిత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా సహా 23 మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన అప్పీల్‌పై ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

2లో..

# వైసీపీ నా ఒక్కడిది కాదు

## - నా ధైర్యం మీరే.. నా బలం మీరే అన్న జగన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** విలువలు, విశ్వసనీయత ప్రాతిపదికన తెలుగు నేల రాజకీయ దశ-దిశను మార్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెట్టింది. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసంద్రాన్ని తలపించాయి. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. దివంగత సీఎం వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం కేవలం ఒక రాజకీయ నాయకుడి మాటలా కాకుండా, ఒక సైన్యాధిపతి తన సైన్యంలో పోరాట పటిమను రగిలించినట్లుగా సాగింది."నల్లకాలువలో ప్రజలకు ఇచ్చిన ఆ ఒక్క మాట నా కుటుంబ పరిస్థితులనే కాదు, రాష్ట్ర చరిత్రనే మార్చేసింది" అని జగన్ తన

2లో..

# గ్యాస్ కొరతపై కేంద్రం జోక్యం చేసుకోవాలి

## - కేంద్రానికి కేటీఆర్ లేఖ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దేశంలో వాణిజ్య, గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల తీవ్ర కొరత ఏర్పడిందని, ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన గురువారం కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి ఒక లేఖ రాశారు. ఎల్పీజీ సరఫరాలో అంతరాయం కారణంగా హోటళ్లు, తినుబండారాలు, పీజీ హాస్టళ్లు, చిన్న ఆహార వ్యాపారాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని కేటీఆర్ తన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. సరఫరాను వెంటనే పునరుద్ధరించకపోతే, వేలాది సంస్థలు మూతపడే ప్రమాదం ఉందని, వాటిపై ఆధారపడిన లక్షలాది

2లో..

# మారనున్న హైదరాబాద్ రూపురేఖలు

## - 556 కి.మీ.ల మేర మెట్రో విస్తరణ - మూసీ నదిపై 29 బ్రిడ్జిలు

## - రూ.4 లక్షల కోట్ల ప్రణాళిక



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రపంచంలోనే హైదరాబాద్ ఒక మహా నగరంగా అవతరిస్తోంది. గత 10 ఏళ్లలో హైదరాబాద్ రూపురేఖలే మారిపోయాయి. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు శరవేగంగా విస్తరించిన హైదరాబాద్ మహా నగరం మరింతగా వ్యాపిస్తోంది. ఈ నేపథ్యంలోనే దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా ప్రపంచ దేశాల నుంచి కూడా ప్రజలు ఇక్కడికి వచ్చి ఉద్యోగం, ఉపాధి, విద్య వంటి అవసరాల కోసం

2లో..

# భారత సార్వభౌమత్వాన్ని అమెరికాకు లొంగిపోయేలా చేశారు

## - లోక్‌సభలో రాహుల్ గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) లోక్‌సభలో అనుబంధ పద్దులపై జరిగిన చర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ప్రసంగం మరోసారి వివాదాస్పదమయింది. ర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారతదేశం ఎవరి వద్ద నుండి చమురు , గ్యాస్ కొనుగోలు చేయాలో నిర్ణయించే అధికారాన్ని అమెరికాకు ఎందుకు

2లో..

# గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు ఆపాల్సిందే

## - ఐక్యరాజ్యసమితిలో తీర్మానం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధాన్ని కాస్తయినా ఆపేందుకు అంతర్జాతీయ సమాజం గట్టి చర్యలు చేపట్టింది. గల్ఫ్ దేశాలపై ఇరాన్ జరుపుతున్న దాడులను తక్షణమే నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ప్రవేశ పెట్టిన తీర్మానం భారీ మెజారిటీతో ఆమోదం పొందింది. ఈ తీర్మానానికి భారతదేశం కో-స్పాన్సర్‌గా నిలిచి తన వ్యూహాత్మక మద్దతును

2లో..

# పెట్టుబడుల కోసం సీఎం చంద్రబాబు కొత్త 3సీ ఫార్ములా

జరిగిన చర్చల్లో సీఎం కీలకాంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

**ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ పేరుతో అభివృద్ధి**

'రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను వేగంగా గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాలి. పెట్టుబడులను ఆకర్షించేలా జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. పెట్టుబడులు వస్తే స్థానికంగా యువతకు ఉపాధి, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతాయి'అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.'విశాఖ, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ పేరుతో అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ రీజియన్ కు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, అమరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్, తిరుపతి రీజియన్ కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారు. రీజియన్ల వారీగా పరిశ్రమలు, పెట్టుబడులు, ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ఈ అధికారులు తీసుకుంటారు. పెట్టుబడులపై ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షించి ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేందుకు తక్షణం చర్యలు చేపట్టాలి. అనుమతులు వేగంగా ఇవ్వటంతో పాటు భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలి. పరిశ్రమలకు నీటిని ఇస్తేనే వేగంగా ఉత్పాదన ప్రారంభిస్తారు. ఓర్వకల్లులో పారిశ్రామిక క్లస్టర్ రూపకల్పన చేశాం. ఇప్పుడు ఎయిర్ పోర్టు లాంటి మౌలిక సదుపాయాలు కూడా వచ్చాయి. ఇప్పుడు భవిష్యత్తులో ఓ మేజర్ పారిశ్రామిక హబ్ గా మారుతుంది. కడప జిల్లాలో కొప్పర్తి కూడా ఆ పారిశ్రామిక క్లస్టర్ గా తయారు కావాలి'అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు.

**పెట్టుబడులపై జిల్లాల్లోనూ సమావేశాలు పెట్టాలి**

'పెట్టుబడులపై జిల్లాల్లో కూడా సమావేశాలు నిర్వహించాలి. పెట్టుబడులు రాబట్టేందుకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంపై జిల్లాల వారీగా ర్యాంకులిస్తాం. 2019-24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు'అని సీఎం చంద్రబాబు నాయుడు గుర్తు చేశారు. 'అమర్ రాజా కంపెనీ తిరుపతిలో కార్పోరేట్ ఆఫీస్ పెట్టింది, వారినీ గత పాలకులు పారిపోయేలా చేశారు. 2014-19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసింది'అని సీఎం చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు.'ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని బెంగళూరుకు పోటీగా తీర్చిదిద్దాం. మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాం, ఎకో సిస్టం కల్పించాం. ఇప్పుడు ఆ ఫలితాలు హైదరాబాద్ అనుభవిస్తోంది. ఇప్పుడు రాష్ట్రం మొత్తం అదే తరహా ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నాం'అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

**ఎంఎస్ఎంఈలు ప్రమోట్ చేయాలి**

'ఏదైనా జిల్లాల్లో పరిశ్రమలు రాకుంటే ఆ జిల్లాల్లో టూరిజం ప్రమోట్ చేయాలి, లేదా ఐటీని ప్రమోట్ చేయాలి, ఎంఎస్ఎంఈలు ప్రమోట్ చేయాలి అగ్రికల్చర్ ప్రమోట్ చేయాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. 'ఇలా ఏదో ఒక రంగంలో ఆయా జిల్లాలకున్న ప్రత్యేకతలను, అనుకూలతలను దృష్టిలో పెట్టుకుని ఆయా రంగాల్లో అభివృద్ధి చేయాలి. జిల్లాలకున్న అడ్వాంటేజీలను ప్రమోట్ చేసి పెట్టుబడులను ఆకర్షించాలి. పెట్టుబడులు పెట్టేవారందరూ తమ దగ్గరకే రావాలని జిల్లా కలెక్టర్లు మంత్రులు అనుకోకూడదు. పెట్టుబడులు పెట్టే వారెవరో గుర్తించి వారిని కలెక్టర్లు, మంత్రులు సంప్రదించే పరిస్థితి రావాలి. ఇదే విధంగా హైదరాబాద్ ను ప్రమోట్ చేయడం వల్లే ఐఎస్బి వచ్చింది. జిల్లాల్లో వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాలు, తలసరి ఆదాయం ఎంతమేర పెంచాం అన్నదానిపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలి. తదుపరి సమావేశం నుంచి ఏ జిల్లా కలెక్టర్ ఎంతమేర పరిశ్రమల్ని ప్రోత్సహించారన్న దానిపై సమీక్షిస్తాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే లాంటి ఇన్ఫ్రా ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. హిందుపూర్ సమీపంలో ఎలక్ట్రానిక్స్ సిటీని ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు.

**ఆతిథ్య రంగంలో అభివృద్ధికి ఆస్కారం**

'ఏపీలో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయి. అందుకే పర్యాటకానికి పారిశ్రామిక హోదాను కల్పించాం. ఏమీ లేని ప్రాంతాల్లోనే కొన్ని దేశాల్లో టూరిజం అభివృద్ధి చేస్తున్నారు. ఏపీలో అనేక చరిత్రాత్మక ప్రాంతాలు ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసే అంశంపై ఫోకస్ పెట్టాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.'పురాతన కట్టడాలు చాలా ఉన్నాయి వాటికి ఎంతో చరిత్ర ఉంటుంది వాటిని ఎంకరేజ్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల హోటల్ గదులు సిద్ధం కావాలి. వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టేలు పెద్ద ఎత్తున రావాలి. కన్వెన్షన్ సెంటర్లు, మైస్ సెంటర్లు నిర్మాణం చేయాలి. యుద్ధ ప్రభావాల నేపథ్యంలో విదేశాల కంటే స్థానికంగా ఉండే పర్యాటకానికి పెద్దఎత్తున ఆకర్షణ పెరుగుతుంది. దేవాలయాలు పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రాలతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించే ప్రాంతాలు వాటిని అభివృద్ధి చేయాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

# హైదరాబాద్‌లో హాలీవుడ్

కూడా అన్ని రకాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో నెట్‌ఫ్లిక్స్ సంస్థ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ మన నగరానికి వచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనే ఉందని తాను గతంలోనే చెప్పానని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి నెట్‌ఫ్లిక్స్ రాకతో తన కల నిజం కాబోతుందని ఆనందం వ్యక్తం చేశారు.తాను బాల్యంలో ఉన్నప్పటి నుంచే తనకు సినిమాలు అంటే ఎంతో ఇష్టమని తెలిపిన రేవంత్ రెడ్డి ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ కార్యాలయాన్ని తన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సినిమా రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని బాహుబలి, కల్కి, ఆర్ఆర్ఆర్, అరుంధతి వంటి సినిమాలను తీశారని పేర్కొన్నారు. మద్రాకు కేంద్రంగా ఉన్న సినిమా ఇండస్ట్రీని ఎన్టీఆర్, అక్కినేని నాగేశ్వర్ రావు.. హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తు చేశారు. కాలంతో పాటు సినీ ఇండస్ట్రీలో ఎన్నో మార్పులు వచ్చాయని తెలిపారు.నెట్‌ఫ్లిక్స్ సంస్థ తమ వ్యాపారాన్ని విస్తరించేందుకు విశాలమైన ఆఫీస్ నిర్మించుకునేందుకు కావాల్సిన భూమిని కొత్తగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి తమ ప్రభుత్వం రెడీగా ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఫ్యూచర్ సిటీకి నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను తీసుకురావాలని కోరుతున్నట్లు చెప్పారు. ప్రపంచంలో ఉన్న 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పెట్టుబడి పెడితే పూర్తి రక్షణ ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు.

# సీఈసీపై అభిశంసన

చేసిన నోటీసును ఇస్తేనే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ప్రస్తుతం విపక్షాల వద్ద అవసరమైన సంఖ్య కంటే ఎక్కువ మంది సభ్యుల మద్దతు ఉండటంతో ఈ నోటీసు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇండియా కూటమి పార్టీలతో పాటు, ప్రస్తుతం కూటమిలో అధికారికంగా లేని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీలు కూడా దీనిపై సంతకాలు చేశారు.

**సీఈసీపై ఉన్న ఏడు ప్రధాన ఆరోపణలు**

ఈ నోటీసులో జ్ఞానేష్ కుమార్‌పై మొత్తం ఏడు రకాల తీవ్రమైన ఆరోపణలను విపక్షాలు పొందుపరిచాయి. అందులో ప్రధానంగా అధికారంలో ఉండి పక్షపాతంగా వ్యవహరించడం, ఎన్నికల అవకతవకలపై దర్యాప్తును ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, ఓటర్ల జాబితా నుంచి భారీగా పేర్ల తొలగింపు వంటి అంశాలు ఉన్నాయి. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత లోపించిందని, అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విపక్షాలు మొదటి నుంచీ ఆరోపిస్తున్నాయి.

**రాజకీయ ఉత్కంఠ**

పార్లమెంటులో ఈ నోటీసును సమర్పించిన తర్వాత, దానిని ఆమోదించాలా లేదా అనేది స్పీకర్ లేదా రాజ్యసభ చైర్మన్ నిర్ణయించాల్సి ఉంటుంది. ఒకవేళ నోటీసు ఆమోదం పొందితే, ఆరోపణల విచారణ కోసం ఒక కమిటీని వేయాల్సి ఉంటుంది. అయితే, అధికార పక్షానికి మెజారిటీ ఉన్నందున ఈ తీర్మానం నెగ్గడం కష్టమే అయినప్పటికీ, ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతపై దేశవ్యాప్తంగా చర్చ లేవనెత్తడమే విపక్షాల ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది.

**సీఈసీని తొలగించే ఈ రాజ్యాంగ ప్రక్రియ ఇలా!**

అభిశంసన నోటీసును ఆమోదిస్తే, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి , ఒక ప్రముఖ న్యాయకోవిదుడితో కూడిన ముగ్గురు సభ్యుల విచారణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీ ఆరోపణలు నిజమని తేల్చి నివేదిక ఇస్తేనే, పార్లమెంటులో అసలు ఓటింగ్ ప్రక్రియ మొదలవుతుంది. ఆ సమయంలో ఉభయ సభల్లోనూ ప్రత్యేక మెజారిటీ అంటే.. సభలోని మొత్తం సభ్యులలో సగానికి పైగా, ఓటింగ్ వేసిన వారిలో మూడింట రెండొంతుల మంది మద్దతు లభించాలి. ఒకే సెషన్‌లో రెండు సభలు ఈ తీర్మానాన్ని ఆమోదిస్తే, అప్పుడు రాష్ట్రపతి తుది ఉత్తర్వు జారీ చేయడం ద్వారా సీఈసీని పదవి నుంచి తొలగిస్తారు.

# హెచ్ పి వి ఉచిత టీకా కార్యక్రమం

**- డాక్టర్ జగదీష్ చంద్ర రెడ్డి ప్రోగ్రాం అధికారి**



**శిరివెళ్ల** స్థానిక ఆసుపత్రి నందు పోగ్రామ్ అధికారి జగదీష్ చంద్ర రెడ్డి హెచ్ పి వి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యూమన్ పాపిలోమా వైరస్ (ఊఖ఑) వ్యాక్సిన్ భారత ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన ఉచిత టీకా కార్యక్రమం గురించి ఆయన వివరించారు.భారతదేశంలో మహిళలకు వచ్చే క్యాన్సర్లలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రెండవ అత్యంత సాధారణమైనది. దీనిని నివారించడానికి, కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 28, 2026న దేశవ్యాప్తంగా ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించి దన్నారు హెచ్‌పీవీ అంటే 'హ్యూమన్ పాపిలోమా వైరస్'. ఇది లైంగికంగా సంక్రమించే వైరస్. ఈ వైరస్ సోకినప్పుడు చాలామందిలో ఎటువంటి లక్షణాలు ఉండవు, కానీ దీర్ఘకాలికంగా ఈ వైరస్ సోకడం వల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.హెచ్‌పీవీ వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్‌ను నిరోధించడంలో అత్యంత ప్రభావవంత మైనదని ఈ టీకాను లైంగికంగా క్రియాశీలంగా మారకముందే (అంటే చిన్న వయసులోనే) తీసుకోవడం వల్ల అత్యధిక రక్షణ లభిస్తుందదన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ వ్యాక్సిన్‌కు వేల రూపాయలు ఖర్చవుతుందనీ. ప్రభుత్వం దీనిని ఉచితంగా అందించడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగు తుందదన్నారు. ప్రధానంగా 14 ఏళ్ల వయస్సు ఉన్న బాలికలను లక్ష్యంగా చేసుకుని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఇందులో భాగంగా 'గార్డాసిల్' వ్యాక్సిన్‌ను ఉపయోగిస్తున్నామని. ఇది వైరస్ యొక్క ప్రమాదకర రకాల (16 మరియు 18 రకాలు) నుండి రక్షణ కల్పిస్తుందన్నారు.ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (ఖఊఅూ )కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ఇతర ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సిన్ ఉచితంగా అందుబాటులో ఉంటుందన్నారు.తదనంతరము డాక్టర్ ముఖేష్ మరియు డాక్టర్ ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ ఇది ఒక స్వచ్ఛంద కార్యక్రమనీ తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమ్మతితోనే టీకా వేస్తామని ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ను యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తోందనీ టీకా వేయించు కున్నప్పటికీ, 30 ఏళ్లు దాటిన మహిళలు క్రమం తప్పకుండా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారన్నారు. ఇది సురక్షితమైనదిని ఎటువంటి భయాలు అపోహలు లేకుండా అర్హులైన వారందరూ వ్యాక్సిన్ ను తీసుకోవాలని పిలుపునిచ్చారు.మీ ప్రాంతంలోని సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని లేదా ఆశా (యాఊం) కార్యకర్తను సంప్రదించి, మీకుటుంబంలోని అర్హత గల బాలికలకు ఈ టీకా గురించి పూర్తి వివరాలు తెలుసుకొని వ్యాక్సిన్ ఇప్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ముకేశ్ డాక్టర్ ఆంజనేయులు సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి పి హెచ్ ఎన్ సరస్వతి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు లబ్ధిదారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు ఆపాల్సిందే

ప్రకటించడం గమనార్హం కాగా.. ఇరాన్‌కు మిత్ర దేశాలు అయిన చైనా, రష్యా వంటి దేశాలు కనీసం దీనికి అడ్డు చెప్పలేకపోయాయి. ముఖ్యంగా ఈ ఓటింగ్‌లో పాల్గొనకుండా ఉండడమే కాకుండా ఖమేనీ మృతి గురించి చర్చ తీసుకురాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశాయి.

**ఏకగ్రీవంగా 130 దేశాల మద్దతు**

బహ్రెయిన్ నేతృత్వంలో వచ్చిన ఈ తీర్మానానికి ప్రపంచ వ్యాప్తంగా 130 దేశాలు మద్దతు తెలిపాయి. అందులో భారత్ కూడా ఉండడం గమనార్హం. ఇరాన్ దాడులు అంతర్జాతీయ చట్టాలను తుంగలో తొక్కుతున్నాయని.. ఇది ప్రపంచ శాంతికి పెను ముప్పుగా మారిందని ఈ తీర్మానం చెప్పింది.

ప్రధానంగా బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, జోర్డాన్ వంటి దేశాలపై ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులను వెంటనే ఆపాలని ఐరాస స్పష్టం చేసింది. అంతేకాకుండా హోర్ముజ్ జలసంధి వద్ద ఇరాన్ నౌకల రాకపోకలను అడ్డుకోవడాన్ని, సముద్ర మార్గాల్లో అశాంతిని సృష్టించడాన్ని భద్రతా మండలి ఏక కంఠంతో ఖండించింది.

**ఓటింగ్‌లో రష్యా, చైనాల మౌనం!**

భద్రతా మండలిలో మొత్తం 15 సభ్య దేశాలు ఉండగా.. 13 దేశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశాయి. ఇరాన్‌కు ఆప్త మిత్రులుగా పేరున్న రష్యా, చైనాలు మాత్రం దీనికి వ్యతిరేకంగా ఓటు వేయకుండా కేవలం ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయాయి. అయితే ఈ తీర్మానంపై రష్యా, చైనా అసంతృప్తి వ్యక్తం చేశాయి. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుటుంబ సభ్యులు మరణించిన విషయాన్ని తీర్మానంలో ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించాయి. ఒక పక్షానికి అనుకూలంగా తీర్మానం ఉందని విమర్శిస్తూనే.. గల్ఫ్ దేశాల భద్రత దృష్ట్యా అవి తీర్మానాన్ని అడ్డుకోకపోవడం విశేషం. ప్రస్తుతం ఈ తీర్మానం ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఇరాన్ తన దాడులను ఆపి చర్చలకు వస్తుందా? లేక అంతర్జాతీయ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ యుద్ధాన్ని మరింత తీవ్రం చేస్తుందా? అన్నది ఉత్కంఠగా మారింది.

# గ్యాస్ కొరతపై కేంద్రం జోక్యం చేసుకోవాలి

మంది కార్మికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు.ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు కేటీఆర్ కేంద్రానికి కొన్ని కీలక సూచనలు చేశారు. చిన్న వ్యాపారులకు ప్రాధాన్యతనిచ్చేలా ఎల్పీజీ కేటాయింపుల విధానాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. జిల్లాల వారీగా సిలిండర్ల లభ్యతపై పారదర్శక సమాచారం కోసం రియల్-టైమ్ పబ్లిక్ డ్యాష్‌బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. సంక్షోభ సమయంలో చిన్న వ్యాపారులపై అదనపు భారం పడకుండా వాణిజ్య సిలిండర్ల ధరల పెరుగుదలను తాత్కాలికంగా నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. గృహ వినియోగ సిలిండర్లను అక్రమంగా వాణిజ్య అవసరాలకు మళ్లించి, అధిక ధరలకు విక్రయించే బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఐటీ కారిడార్ ప్రాంతాల్లోని పీజీ హాస్టళ్లను ప్రత్యేక కేటగిరీగా గుర్తించి, అంతరాయం లేని సరఫరాను అందించాలని కోరారు. అలాగే, గ్యాస్ ఆధారిత శ్మశానవాటికలను అత్యవసర సేవలుగా వర్గీకరించి, వాటి కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా చూడాలని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. ఇది లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేసే తీవ్రమైన సమస్య అని, వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# మారనున్న హైదరాబాద్ రూపురేఖలు

జీవిస్తున్నారు. ఈ క్రమంలోనే భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా ప్రభుత్వాలు హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాలను కూడా అదే వేగంతో కల్పిస్తున్నాయి. అయినప్పటికీ నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఈ నేపథ్యంలోనే రానున్న రోజుల్లో మరింత మంది ప్రజలు, వాహనాలు పెరిగిపోతాయనే అంచనాలతో ట్రాఫిక్ రద్దీని నిర్వహించేందుకు మౌలిక వసతులను సర్కార్ కల్పిస్తోంది.ఈ నేపథ్యంలోనే 2050 నాటికి హైదరాబాద్ మహా నగరాన్ని ఏ విధంగా మార్చాలి అనే దానిపై హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ( హెచ్ఎండీఏ ) సమగ్ర రవాణా వ్యవస్థపై కీలక ప్రణాళికను రెడీ చేసింది. 2050 నాటికి హైదరాబాద్ నగరంలో మెట్రో నెట్‌వర్క్‌ను ఏకంగా 556.6 కిలోమీటర్ల మేర విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం దాదాపు 70 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించి ఉండగా రెండో విడతలో భాగంగా మరో 150 కిలోమీటర్ల వరకు విస్తరించేందుకు అనుమతులు లభించాయి.ఇక మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ (ఎంఎంటీఎస్) నెట్‌వర్క్‌ను 336.4 కిలోమీటర్ల వరకు పెంచాలని హెచ్ఎండీఏ చర్యలు చేపట్టింది. ఇక హైదరాబాద్ నగరంలో రోడ్ల నెట్‌వర్క్‌ను 19,352 కిలోమీటర్లకు విస్తరించాలని భావిస్తోంది. అదే సమయంలో నగరంలో కొత్తగా 120 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, స్కైవాక్‌ల నిర్మాణానికి హెచ్ఎండీఏ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇవే కాకుండా 34 రైల్వే ఓవర్ బ్రిడ్జిలు (ఆర్వోబీలు), 16 రైల్ అండర్ బ్రిడ్జిలు (ఆర్‌యూబీలు), 8 ఎలివేటెడ్ రోడ్లను నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు హెచ్ఎండీఏ అధికారులు వెల్లడించారు. అదే సమయంలో హైదరాబాద్ నగరం మధ్య నుంచి వెళ్తున్న మూసీ నదిపై 29 బ్రిడ్జిలను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. 2050 నాటికి ప్రత్యేక బస్ లైన్ల కోసం 48 కిలోమీటర్ల మేర రోడ్ కారిడార్లను గుర్తించినట్లు తెలిపారు. 7 అంతర్రాష్ట్ర బస్సు, ట్రక్ టెర్మినల్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అయితే 2050 హైదరాబాద్ నగర సమగ్ర రవాణా వ్యవస్థ ప్రణాళిక కోసం రూ.4 లక్షల కోట్లు అవసరం అవుతాయని హెచ్ఎండీఏ అంచనాలు వేస్తోంది.

# భారత సార్వభౌమత్వాన్ని అమెరికాకు లొంగిపోయేలా చేశారు



ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మనం ఏయే దేశాల నుండి చమురు సరఫరా పొందాలనేది మనం నిర్ణయించుకోగలమా లేదా అనే అంశం ఇప్పుడు తేలాల్సి ఉందన్నారు. భారతదేశం వంటి అగ్రదేశం, రష్యా నుండి చమురు కొనడానికి వేరే దేశం అధ్యక్షుడి అనుమతి కోసం వేచి చూడటం అత్యంత ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఈ చిక్కుముడి వెనుక ఉన్న రహస్యం తనకు తెలుసని.. ఈ మొత్తం వ్యవహారం వెనుక రాజీపడిన విషయం ఉందన్నారు. ప్రజలను ఆందోళన చెందవద్దని ప్రధాని చెబుతున్నారు కానీ, అసలు ప్రధానియే తీవ్ర భయాందోళనలో ఉన్నారు అని ఎద్దేవా చేశారు. అదానీ కేసు, అంతర్జాతీయంగా చర్చనీయాంశమైన ఎప్స్టీన్ ఫైల్స్ వంటి వ్యవహారాల వల్ల ప్రధాని సభలోకి రావడానికే భయపడుతున్నారని, అందుకే లోక్‌సభలో ఆయన కుర్చీ ఖాళీగా కనిపిస్తోందని విమర్శించారు.అనంతరం కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ వైపు వేలు చూపిస్తూ.. లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్స్టీన్ తనకు స్నేహితుడు అని పూరీ స్వయంగా చెప్పుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. హర్దీప్ పూరీ కుమార్తె బిలియనీర్ జార్జ్ సోరోస్ నుండి నిధులు పొందారని ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అధికార పక్షం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ.. రాహుల్ గాంధీ తాను ఇచ్చిన నోటీసులో ఉన్న అంశాలకు మాత్రమే పరిమితమై మాట్లాడాలని, సభ ఇలా నడవడానికి వీల్లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. మీరు నోటీసులో ఉన్న విషయం మీదైనా మాట్లాడండి లేదా ఈ కొత్త అంశాల గురించి మాట్లాడాలనుకుంటే మరో నోటీసు ఇవ్వండి అని స్పష్టం చేశారు. విపక్ష సభ్యులు మాత్రం రాహుల్ గాంధీని ప్రసంగం కొనసాగనివ్వాలని డిమాండ్ చేశారు.పశ్చిమ ఆసియాలో యుద్ధం కారణంగా చమురు రవాణాకు కీలకమైన స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ మూతపడే ప్రమాదం ఉందని, ఇది భారతదేశ ఇంధన భద్రతను దెబ్బతీస్తుందని రాహుల్ హెచ్చరించారు. ఇలాంటి తీవ్రమైన అంశంపై చర్చకు ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని ఆయన ప్రశ్నించారు. తర్వాత పశ్చిమ ఆసియా యుద్ధం కారణంగా ఏర్పడిన ఇంధన సంక్షోభంపై కేంద్రం తీసుకున్న చర్యల గురించి వివరించేందుకు హర్దీప్ సింగ్ పూరీ లేచారు. అయితే, ప్రతిపక్ష సభ్యులు సభలో పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ నిరసనలకు దిగారు. స్పీకర్ ఓం బిర్లా తాము అన్ని పక్షాలకు తగిన సమయం ఇస్తున్నామని, నిబంధనల ప్రకారమే సభ నడుస్తోందని స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వం మొండి వైఖరి వీడడం లేదని ఆరోపిస్తూ రాహుల్, ప్రియాంక సహా ఇండియా కూటమి నేతలు గురువారం సభా కార్యకలాపాలను బహిష్కరించి బయటకు వచ్చారు. సభ నిబంధనల ప్రకారమే నడుస్తుంది, ఎవరి మైక్‌ను స్విచ్ ఆఫ్ చేసే బటన్ స్పీకర్ దగ్గర ఉండదని స్పీకర్ స్పష్టం చేశారు.

# మరోసారి తెరపైకి ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు

కాసేపటి క్రితం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14లో ఉన్న కవిత నివాసానికి చేరుకున్న సీబీఐ అధికారులు ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన తాజా నోటీసులను అందజేశారు. ఆ సమయంలో కవిత ఇంట్లో అందుబాటులో లేకపోవడంతో నోటీసులను ఆమె భర్త అనిల్ కుమార్‌కు అందజేసి, ఆమె ఎక్కడ ఉన్నారనే వివరాలను ఆరా తీశారు. దీంతో ఈ కేసు మరోసారి తెరపైకి వచ్చింది.ఢిల్లీ లిక్కర్ పాలసీలో అవకతవకలు జరిగాయని, 'సౌత్ గ్రూప్' తరపున కవిత కీలక పాత్ర పోషించారనే ఆరోపణలతో దర్యాప్తు సంస్థలు విచారణ జరిపాయి. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరి 27న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో సరైన ఆధారాలు లేవని పేర్కొంటూ కవితతో పాటు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా సహా 23 మందిని ఈ కేసు నుండి విముక్తి కల్పిస్తూ క్లీన్‌చిట్ ఇచ్చింది. అయితే, ఈ తీర్పును సీబీఐ హైకోర్టులో సవాలు చేయడంతో కథ మళ్లీ మొదటికొచ్చింది. మార్చి 15, 2024న హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించి, సాయంత్రం వేళ ఆమెను అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించారు. తొలుత ఈడీ కస్టడీలో, ఆ తర్వాత సీబీఐ అరెస్ట్ చేయడంతో కవిత సుమారు ఐదున్నర నెలల పాటు తిహార్ జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు ఆమెకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుతో ఊపిరి పీల్చుకున్న కవితకు సీబీఐ హైకోర్టును ఆశ్రయించడం కొత్త తలనొప్పిగా మారింది. ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్న ఆధారాలను మరోసారి పరిశీలించాలని, కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని సీబీఐ పట్టుబడుతోంది.

# ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ

పార్టీ తాజాగా మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ ఫిరాయించిన తమ పార్టీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్లను సుదీర్ఘంగా విచారణ చేపట్టిన జస్టిస్ సంజయ్ కరోల్ నేపథ్యంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తుది తీర్పు ఇచ్చింది. సుప్రీంలో ఈ కేసు విచారణ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తరపున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు.పార్టీ ఫిరాయింపులు, ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి ఇప్పటికే దాఖలు చేసిన పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ జరిపారని వాటిపై తగిన నిర్ణయం తీసుకుని ఎమ్మెల్యేలకు క్లీన్‌చిట్ ఇచ్చిన విషయాన్ని లాయర్ అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు విన్నవించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తెలంగాణ స్పీకర్ కార్యాలయం పరిష్కరించినట్లు చెప్పారు. ఈ వ్యవహారంలో అభిషేక్ మను సింఘ్వీ చేసిన వాదనలతో జస్టిస్ సంజయ్ కరోల్ బెంచ్ ఏకీభవించింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే స్పీకర్ తుది నిర్ణయం తీసుకుని తన తీర్పును వెలువరించినందున ఇక ఈ పిటిషన్లపై విచారణ జరపాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణ ముగిసినట్లు వెల్లడించింది. అదే సమయంలో తెలంగాణ స్పీకర్ తన తీర్పు కాపీలను ఫిర్యాదుదారులకు 2 రోజుల్లో ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచించింది.

# వైసీపీ నా ఒక్కడిది కాదు

ప్రసంగాన్ని ప్రారంభించి కార్యకర్తలలో ఉద్వేగాన్ని నింపారు. నాడు పార్టీ స్థాపించినప్పుడు అధికార బలంతో కాంగ్రెస్, కుతంత్రాలతో తెలుగుదేశం పార్టీలు కలిసి ఎన్ని ఇబ్బందులు పెట్టినా, జైలుకు పంపినా తను ఏనాడూ వెనక్కి తగ్గలేదని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పుడు జగన్ అనేవాడు ఒక్కడే అయినా, పైన ఉన్న దేవుడు, కింద ఉన్న తనను నమ్ముకున్న ప్రజలు తోడుగా ఉన్నారని, అందుకే ఆనాడు కేంద్ర అధికార సామ్రాజ్యాన్నే ఎదిరించి నిలబడగలిగానని ఆయన తన ధైర్యాన్ని చాటి చెప్పారు.

**వైఎస్సార్‌సీపీ జగన్ ఒక్కడిదే కాదు..**

వైఎస్సార్‌సీపీ అంటే కేవలం జగన్ అనే ఒక వ్యక్తి సొత్తు కాదని, ఇది వైఎస్సార్‌ను గుండెల్లో పెట్టుకున్న కోట్ల మంది అభిమానులదని, పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలదని జగన్ భావోద్వేగంతో ప్రకటించారు. తనను గుండెల్లో పెట్టుకుని భుజాలపై మోస్తున్న కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, కష్టకాలంలో కూడా వెనుకంజ వేయకుండా నిలబడుతున్న వారే తన సైన్యమని ఆయన కొనియాడారు. వైఎస్సార్‌సీపీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ ప్రయాణం మాత్రమే కాదని, అది ఒక లక్ష్యం కోసం లక్షలాది మంది చేసిన త్యాగాలకు, కష్టానికి నిలువెత్తు సాక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

**కార్యకర్త గర్వంగా కాలర్ ఎగరేసుకునేలా..**

పార్టీ భవిష్యత్తుపై ధీమా వ్యక్తం చేస్తూ తనతో నడిచే ప్రతి కుటుంబ సభ్యుడు సమాజంలో గర్వంగా కాలర్ ఎగరేసుకుని, "అదుగో అతడే మా నాయకుడు, అదే మా వైఎస్సార్‌సీపీ" అని చెప్పుకునేలా పార్టీ అడుగులు పడుతాయని జగన్ హామీ ఇచ్చారు. విలువలు లేని రాజకీయాల మధ్య విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన ఈ పార్టీ, ఎప్పటికీ తన సిద్ధాంతాలకే కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ వేడుకలో మాజీ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు మరియు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన వేలాది మంది అభిమానులు పాల్గొని జై జగన్ నినాదాలతో పార్టీ కార్యాలయాన్ని హోరెత్తించారు.

## తిరుపతిలో మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం

**తిరుపతి** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం నాడు తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్నారు. టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అయనకు స్వాగతం పలికారు. తరువాత లోకేష్ కార్యకర్తలు, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సాగర్ డిఫెన్స్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడానికి అయన వచ్చారు. బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద అటానమస్ మారిటైం షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసారు. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్ ను సాగర్ డిఫెన్స్ సంస్థ అభివృద్ధి చేయనుంది. మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి, 750 మందికి పైగా ఉద్యోగాల కల్పన జరగనుంది.

## ఇండ్ల స్థలాలు కేటాయించడం హర్షణీయం

### - మాజీ కార్పొరేటర్ విజయా రెడ్డి

ఇందిరమ్మ ప్రభుత్వం అందరికీ అండగా నిలబడుతుందని,ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించడం హర్షణీయమని మాజీ కార్పొరేటర్ విజయా రెడ్డి పేర్కొన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాడు ఇండ్లు కోల్పోయిన తొమ్మిది మంది మహిళలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా విజయా రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిమ్స్ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని పేర్కొంటూ ఎర్రమంజిల్ లోని కొంతమంది ఇండ్లను ఇష్టారాజ్యంగా కూల్చివేతలు చేశారని, అందులో తొమ్మిది మందికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్రమంజిల్ లోనే ఇండ్ల స్థలాలను కేటాయిస్తూ జి ఒ విడుదల చేయడం హర్షణీయం అని తెలిపారు. అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిరంకుశంగా ఇంట్లో పేషెంట్ ఉన్నా కూడా చూడకుండా ఇండ్ల కూల్చివేతలు చేశారని, అప్పటి నుండి తాము న్యాయస్థానంలో ఇదే విషయమై పోరాటం చేశామని, పేదల పార్టీగా పేరున్న తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల సహకారంతో ఈ తొమ్మిది మంది మహిళలకు ఇదే ఎర్రమంజిల్ లో ఇండ్ల స్థలాలను కేటాయిస్తూ జి ఒ ను తేవడం సంతోషకరం అని అన్నారు.

## మార్చి 17న చేతి వృత్తిదారుల మహాధర్నా

**ఇందిరాపార్క్** రాష్ట్ర ప్రభుత్వం 2026-27సం.ము ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో చేతి వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని,గత బడ్జెట్ లో కేటాయించిన నిధులు మార్చి చివరి వరకు మొత్తం ఖర్చు పెట్టాలని, సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం.వి. రమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు హైదరాబాద్ లోని వృత్తిదారుల భవనంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు అమలు చేయాడం లేదు, ప్రతి సంవత్సరం బడ్జెట్లో 25 వేల కోట్ల నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం బాధాకరం అన్నారు, వృత్తిదారుల రాష్ట్ర కార్పొరేషన్, ఫెడరేషన్ లకు గత సంవత్సరం బడ్జెట్ లో కేటాయింపులే తక్కువ ఉన్నాయని అవి కూడా ఖర్చు చేయలేదని అన్నారు. ఈ సంస్థలు పేరుకు మాత్రమే ఉన్నాయని, వీటికి నిధులు విధులు ఎలాంటి కేటాయింపులు లేవని, వీటితో వృత్తిదారులకు ఎలాంటి ఉపయోగం జరగడం లేదని అన్నారు. కేటాయించిన 1018 కోట్లు ఈనెల చివరి వరకు విడుదల చేసి ఖర్చు చేయాలన్నారు. 2026-27 బడ్జెట్ లో వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీసీ సబ్ ప్లాన్ చట్టం చేయాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని, వర్గీకరణ చేయాలని, వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరిగే వృత్తిదారుల మహా ధర్నాకు కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, గొర్రెలు, మేకల పెంపకం దారులు, రజక వృత్తిదారులు, విశ్వకర్మ వృత్తిదారులు వడ్రంగి, ఇనుము పని, బంగారం, ఇత్తడి, శిల్పాలు చెక్కుట,క్షౌర వృత్తిదారులు, మేదర, దూదేకుల, కుమ్మరి, దాసరి, సగర, ఉప్పర,బట్రాజులు, బోయ, పూసల, టైలర్, బ్యాండు, వాయిద్య, ఒగ్గు, మందహెచ్చుల, దుబ్బుల కొలుపు, పడపోత్ర, గంగిరెద్దుల, జెట్టి, ఏనూటి తదితర సాంస్కృతిక వృత్తులవారు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు

## గంజాయి కేసులో ఏడుగురు అరెస్టు



**సికింద్రాబాద్**(నిషేధిత గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురు నిందితులతో పాటు నలుగురు వినియోగ దారులను పోలీసులు అరెస్ట్ చేసారు. వారి నుండి 4.38 లక్షల విలువైన 11.5కిలోల గంజాయి, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ టాస్కోర్స్, చిలకల గూడ సంయుక్త దాడుల్లో నిందితులు పట్టుబడ్డారు. ఒడిశాకు చెందిన సుభాష్ మిషాల్, పవిత్ర బీరా, బాపున్ బిడికి లను రిమాండ్ కు పంపారు. సులభంగా డబ్బులు సంపాదించాలని ఒడిశా నుండి హైదరాబాద్ కు గంజాయిని తరలించి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. గంజాయి సరఫరా చేస్తున్న ఒడిశాకు కు చెందిన ప్రధాన నిందితుడు మల్లి పరారీలో ఉన్నట్లు వెల్లడించారు.

## కావూరికి నివాళులర్పించిన బీజేపీ నేతలు

**హైదరాబాద్** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, బంజార హిల్స్ లోని మాజీ కేంద్రమంత్రి కావూరి సాంబశివరావు నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కావూరి సాంబశివరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఈ కఠిన సమయంలో వారికి మనోధైర్యం, శక్తిని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు మరణం పట్ల బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ తరఫున, అలాగే వ్యక్తిగతంగా తన తరఫున ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.రైతు కుటుంబం నుంచి వచ్చిన కావూరి సాంబశివరావు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవలో విశేషమైన సేవలు అందించారని అన్నారు. ఐదుసార్లు ఎంపీగా ఎన్నికై, కేంద్ర మంత్రిగా కూడా దేశానికి సేవలందించారని గుర్తు చేశారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో 1984లోనే స్కిల్ డెవలప్మెంట్కు సంబంధించిన కార్యక్రమాలను ప్రారంభించారని, అవి తర్వాత కాలంలో అనేక ప్రభుత్వాలకు మార్గదర్శకంగా మారాయని తెలిపారు.

## సౌభాగ్య జ్యువెల్లర్స్‌లో ప్రత్యేక 92.5 ప్యూర్ సిల్వర్ కలెక్షన్ ప్రారంభం

**హైదరాబాద్** హైదరాబాద్ బంజారాహిల్స్ లోని సౌభాగ్య జ్యువెల్లర్స్ తమ కొత్త సిల్వర్ జ్యువెల్లరీ కలెక్షన్ను లాంచ్ చేశారు. 92.5 ప్యూర్ సిల్వర్తో తయారు చేసిన ఈ ఆభరణాలు సంప్రదాయం, నైపుణ్యం, ఆధునిక శైలిని కలిపి అందంగా రూపొందించారు. ఈ కలెక్షన్లో టెంపుల్ జ్యువెల్లరీ ప్రధాన ఆకర్షణ. దక్షిణ భారత ఆలయ శైలులు, దివ్యమైన మోటిఫ్ల నుంచి ప్రేరణ పొందిన ఈ డిజైన్లు భక్తి భావనను, కళాత్మకతను ప్రతిబింబిస్తాయి. పండుగలు, పెళ్లిళ్లు, సాంప్రదాయ దుస్తులకు ఈ ఆభరణాలు సరైన ఎంపిక.సర్టిఫైడ్ 92.5 స్టెర్లింగ్ సిల్వర్తో తయారు చేసిన ఈ ఆభరణాలు అత్యుత్తమ శుద్ధత, బలమైన నిర్మాణం, నిశితమైన పనితనాన్ని కలిగి ఉన్నాయి. సౌభాగ్య జ్యువెల్లర్స్ ప్రతినిధి మాట్లాడుతూ, "వెండి ఒక లోహం మాత్రమే కాదు ? అది భావోద్వేగం, సంప్రదాయం మరియు మన గుర్తింపును ప్రతిబింబిస్తుంది" అని తెలిపారు.

# యుద్ధం సాకుతో జరుగుతున్న బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి

### - సరసమైన ధరలకు వంటగ్యాస్, ఇతర సరుకులు అందించాలి: - సిపిఎం

**ఆత్మకూరు :** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దురాక్రమణ దాడి తర్వాత లాభాపేక్షతో బడా వ్యాపారస్తులు సాగిస్తున్న బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టి సరసమైన ధరలకు వంటగ్యాస్, ఇతర సరుకులు అందించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, ఏ. సురేంద్ర, షైక్ ఇస్మాయిల్, వీరన్నలు మాట్లాడుతూ వంటగ్యాస్ ధర పెరగడంతో పాటు బ్లాక్ మార్కెటింగ్ వల్ల సిలిండర్లు దొరకని కారణంగా దేశమంతటా నగరాలు, పట్టణాల్లో హోటళ్లు మూతపడడం లేదా కొన్ని రకాల వంటకాలు లభించడం లేదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే సాధారణమైన తోపుడుబండ్లు, చిన్న చిన్న హోటళ్ల నిర్వాహకుల బతుకులు బజారున పడతాయి. అసంఘటిత కార్మికులు, చిరుద్యోగులకు లభించే టీ, టిఫిన్, భోజనం సరసమైన ధరకు దొరక్కుండా పోయే ప్రమాదం ఏర్పడుతుంది. ఈలోగా వాటి ధరలు అమాంతం పెరిగిపోతాయి. వంటగ్యాస్ కొరత మూలంగా ఆహార లభ్యత మొదలు ఉపాధి వరకు వివిధ రూపాల్లో సమాజంపై దుష్ప్రభావం పడుతుంది. ఇప్పటికే గృహ వినియోగదారులు సిలిండర్ కోసం బుక్ చేస్తుంటే తగిన స్పందన ఉండడం లేదు. ఇంతకుముందు బుక్ చేసిన వారికి కూడా ఐదారు రోజులైనా గ్యాస్ బండ రావడం లేదు. ఇళ్లలో, మార్కెట్లలో ఇటువంటి సమస్యలు ఏర్పడుతుండగా వ్యవసాయ రంగానికి కూడా ఎరువుల లభ్యత సమస్యగా మారనుంది. గ్యాస్ కొరత రాకుండా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టాలి. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలనంతరం పెట్రోలు, డీజిల్ ధరలు కూడా పెరుగుతాయని వార్తలు వస్తున్నాయి. దాంతో సరుకు రవాణా, ప్రజా రవాణా కూడా భారమవుతాయి. గల్ఫ్‌కు ఎగుమతులు ఆగిపోయిన దృ ష్ట్యా గుడ్లు, పండ్లు, బియ్యం, ఆక్వా, గ్రానైట్ తదితర సరుకులు నిల్వపడిపోతున్నాయి. వ్యాపారస్తులు రైతుల నుండి వీటిని ధరలు తగ్గించి కొటున్నారు. ఇరాన్ పక్కనే ఉన్న స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ మూత లేదా ఆంక్షల వల్ల ఎగుమతి, దిగుమతులపై తీవ్ర ప్రభావం పడింది. దీన్ని సాకుగా చూపి బడా వ్యాపారస్తులు, మిల్లర్లు ధాన్యం, అరటి సహా పండ్లు తదితర వ్యవసాయోత్పత్తుల ధరలు తగ్గించేస్తున్నారు. ఎగుమతులు సజావుగా సాగడానికి యుద్ధం ఆటంకమవుతుంది. రైతులకు, వినియోగదారులకు రక్షణ కల్పించాల్సిన మోడీ ప్రభుత్వం బడా వ్యాపారస్తుల కొమ్ముకాస్తోంది. ఈ పరిస్థితికి కేంద్ర ప్రభుత్వం యుద్ధాన్ని సాకుగా చూపుతోంది. ఇరాన్ పై యుద్ధానికి తెగబడింది, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు మూల కారణం ముమ్మాటికి అమెరికా ఇజ్రాయిల్ లే! ప్రధానిపై ఒత్తిడి తేవాలని కోరుతున్నాం.

## ముగ్గురు దొంగలు అరెస్టు




**ఏలూరు** ఏలూరు నగరంలో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఏడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ తెలిపారు. వేరు వేరు ప్రాంతాలకు చెందిన తుత్తిక శ్రీనివాస్ చల్లా విజయ్ కుమార్ లక్ష్మీ శ్రీనివాసులు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించమని తెలిపారు. కేసును త్వరితగతిన చేదించడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన టూటౌన్ సీఐ అశోక్ కుమార్ ఎస్సైలు రామకృష్ణ మధు వెంకటరాజా ఏఎస్ఐ ఏసు హెడ్ కానిస్టేబుల్ రవి లను డిఎస్పి శ్రావణ్ కుమార్ అభినందించారు

## రూ.4 లక్షల కల్తీ మిరపకాయ పొడి పట్టివేత



**వరంగల్** వరంగల్ ఏనుమాముల పీఎస్ పరిధిలోని సాయి సిద్ధార్థ్ ఇండస్ట్రీ మిరపకాయల పొడి-గ్రైండింగ్ వర్క్స్ పై దాడి జరిగింది. ఈ దాడిలో నిందితుడి వద్ద నుంచి రూ.4 లక్షల విలువైన మిరపకాయ పొడి స్టాక్ ను టాస్కోర్స్ స్వాధీనం చేసుకుంది. నిందితుడు బీర్తి సురేశ్ ను స్వాధీనం చేసుకున్న సొత్తుతో పాటు ఏనుమాముల పోలీసులకు అప్పగించినట్లు టాస్కోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు.

## కోటలో రూ.44, 307 విలువైన పొగాకు ఉత్పత్తుల పట్టివేత



**వరంగల్** వరంగల్ తూర్పుకోటలో పోశాల జగదీశ్వర్ అనే వ్యక్తి నిషేధిత పొగాకు ఉత్పత్తులను నిల్వ చేసి, పాన్ షాపులు, కిరాణా షాపుల్లో విక్రయిస్తున్నట్లు మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేశ్ తెలిపారు. హనుమాన్ జంక్షన్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు జగదీశ్వర్ అనుమానాస్పదంగా కనిపించడంతో, అతడి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా రూ.44,307 విలువైన పొగాకు ఉత్పత్తులు లభ్యమయ్యాయి. వాటిని స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేశారు.

## బద్వేల్‌లో వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బద్వేలు** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకొని 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా బద్వేలు పట్టణంలోని వైయస్సార్ విగ్రహం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ వైయస్సార్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు.

## యువతకు దిశానిర్దేశం చేసిన 'మెగా ఇంపాక్ట్ 2026'

### - ప్రారంభించిన జేసీ గోవింద రావు, కమిషనర్ మౌర్య మరియు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.....?




**తిరుపతి** డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక మహతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన 'మెగా ఇంపాక్ట్ 2026' అవగాహన సదస్సు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది.వేలాది మంది విద్యార్థులు, యువత పాల్గొన్న ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, మరియు తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సదస్సులో ప్రముఖ సైకాలజిస్టులు, మోటివేషనల్ స్పీకర్లు యువతకు కెరీర్ ప్లానింగ్, ఒత్తిడి నిర్వహణ మరియు నాయకత్వ లక్షణాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, వివిధ కళాశాలల అధ్యాపకులు మరియు భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమం

**వికారాబాద్** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక ఎంతగానో దోహదపడుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ పట్టణ కేంద్రంలో నర్సింగ్ ఫంక్షన్ హాల్ నందు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఛైర్మన్ లకు శిక్షణ మరియు సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించి ఎన్నికైన నూతన సర్పంచ్ లు మరియు పురపాలక సంఘం ఎన్నికలలో విజయం సాధించి ఎన్నికైన మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లకు స్పీకర్ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైనమిక్ నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో, దేశంలో పెద్ద స్థాయికి ఎదిగిన ప్రజాప్రతినిధులు ఎక్కువ మంది సర్పంచ్ లుగా, కౌన్సిలర్లు గా రాజకీయ జీవితం ప్రారంభించిన వారేనని, నేను కూడా ఎంపీటీసీ గా రాజకీయ జీవితం ప్రారంభించి ఎంపీపీగా తదుపరి శాసనసభ్యునిగా, మంత్రిగా, ఇప్పుడు రాష్ట్రంలో శాసన వ్యవస్థలో అత్యంత ఉన్నతమైన అసెంబ్లీ స్పీకర్ గా ఉన్నానని తెపుతూ...కింది స్థాయి నుండి వచ్చిన ప్రజాప్రతినిధులకు సామాజిక అంశాలు, పేదలకు అందించాల్సిన సేవలపై ఎక్కువ అవగాహన ఉంటుందని ఆయన అన్నారు.ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ , సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ళు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, డ్వాక్రా మహిళలకు ఉచిత రుణాలు వంటి సంక్షేమ పథకాల అమలు గురించి అందరికీ అవగాహన కలిగించి అర్హులైన వారందరికీ అందే విదంగా పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జడ్పీ సీఈవో సుధీర్, డి మంగిలాల్, ఆర్డీవో వాసు చంద్ర, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేష్ రెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ లు గడ్డం అనన్య, పట్లోళ్ల నీరజ, రజిత లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో శాంతి ర్యాలీ

**ఉప్పల్** ఇరాన్, ఇజ్రాయిల్ అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధం వద్దంటూ ఉప్పల్ లో మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా నాయకులు, విద్యార్థులు కలిసి శాంతి కావాలి అంటు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుద్ధ ప్రభావం ప్రపంచ దేశాలపై పడుతుంది. చిన్నాభిన్నం అయ్యే పరిస్థితి వస్తుంది. మన దేశంపై గ్యాస్ కొరతతో హోటల్స్ మూతపడుతున్నాయి. స్విగి, జొమోటో లు సేవలు మూతపడుతున్నాయి. వీటిపై ఆధారపడిన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక దేశ ఆధిపత్యం కోసం యుద్ధాలు చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రానున్న రోజుల్లో యుద్ధ ప్రభావం పెట్రోల్ డీజిల్ లపై పడనుంది. నిత్యావసర సరుకులపై కూడా పడనుంది. యుద్ధం ఇలాగే కొనసాగితే ప్రపంచ జనజీవనం స్తంభించిపోయే అవకాశం ఉంది. అందుకే యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో ముందుకు సాగితే అభివృద్ధి సాధ్యం అవుతుంది. యుద్ధం ఆపాలంటూ శాంతిని కోరుతూ ఉప్పల్ లో పార్టీలకు అతీతంగా నాయకులతో, ప్రజలతో, విద్యార్థులతో కలిసి శాంతి ర్యాలీ ని నిర్వహించామని అన్నారు.

## మేడ్చల్ లో మంచి నీటి సమస్యను పరిష్కరించండి

**- మండలి డైరెక్టర్ అశోక్ రెడ్డి ని కలిసిన బిఆర్ఎస్ నేతలు**



**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )** మేడ్చల్ లో మంచినీటి తోపాటు మురుగు కాలువ లను శుభ్రం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మల్లారెడ్డి రాసిన పత్రాన్ని బి ఆర్ ఎస్ నేతలు హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరా మురుగునీటి పారుదల మండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మేడ్చల్ లోని పేద ప్రజలు గత కొద్ది రోజులుగా మంచినీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎండలు ముదురుతున్న దృష్ట్యా మేడ్చల్ పట్టణానికి సరిపడ మంచినీటి సరఫరాను వెంటనే చేయాలని కోరారు. ఇదేవిధంగా మురుగునీటి కాలువలు శుభ్రం చేయాలని కోరారు. దీంతో మండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి స్పందిస్తూ రెండు మూడు రోజుల్లో మేడ్చల్ ప్రజలకు మంచినీటిని విడుదల చేస్తామని వారు హామీ ఇచ్చారని బిఆర్ఎస్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్ యాదవ్ మేడ్చల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు నవీన్ రెడ్డి మేడ్చల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద యాదవ్ మేడ్చల్ మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థిపై దురుసుగా ప్రవర్తించిన నార్సింగ్ అధికారి ఆశాజ్యోతి పై చర్యలు తీసుకోవాలి

**- కలెక్టర్ కు విద్యార్థి తల్లిదండ్రులు ఫిర్యాదు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ పట్టణంలో ఉన్న (TGRS) పాఠశాలలో దారుణం చోటుచేసుకుంది.. మనస్విని అనే విద్యార్థి ఆ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతుంది.. విద్యార్థిని తల్లిదండ్రులు నల్లగా ఉన్నారని... జంగిల్ నుంచి పట్టుకొచ్చారు అని.. లేబర్ పని చేసే వాళ్ళు అని ఇలాంటి తల్లిదండ్రుల పిల్లలకు టీసి ఇచ్చి పాఠశాల నుంచి పంపించేయాలని అవమానకర వ్యాఖ్యలు చేశారు.. పాఠశాల ప్రిన్సిపాల్ తార సింగ్ , పాఠశాల లో పని చేసే నర్సు స్ఆశ జ్యోతి .దీంతో విద్యార్థిని మనస్విని ఆమె తల్లిదండ్రులు ఎల్లం, జ్యోతి మెదక్ కలెక్టర్ కు చేరుకుని కలెక్టర్ ప్రతిమ సింగ్ కు ఫిర్యాదు చేశారు... ఈ సందర్భంగా విద్యార్థిని మాట్లాడుతూ ఫిబ్రవరి 20వ తేదీన కిడ్నీ స్టోన్ సమస్యతో బాధపడ్డనాని తెలిపింది...దింతో పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని మెదక్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించి ఇంటికి తీసుకెళ్లారు అనంతరం కిడ్నీ స్టోన్ నొప్పి తగ్గిన వారం రోజుల తర్వాత విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు తీసుకెళ్లగా పాఠశాలలో పనిచేసే నర్సు ఆశాజ్యోతి ఇతర సిబ్బంది విద్యార్థినిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విద్యార్థిని మనస్విని తెలిపింది. ఇంకా మూడు సంవత్సరాలు పాఠశాలలోనే చదవాలని ఎలా చదువుతావో చూస్తామని భయపెట్టిస్తున్నారని విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేసింది.అంతేకాకుండా అనారోగ్యానికి గురై వాంతులు చేసుకున్న సందర్భంలో కూడా తన పట్ల నర్సు ఆశాజ్యోతి దురుసుగా ప్రవర్తించారని విద్యార్థని బోరున విలపించింది .. అలాగే తనతోపాటు చదువుకునే విద్యార్థుల ముందు పాఠశాలలో పనిచేసే నర్సు ఆశాజ్యోతి తన తల్లిదండ్రులను కూడా కించపరిచేలా అవమానకర వ్యాఖ్యలు చేసిందని తెలిపింది . తదనంతరం మార్చి ఆరవ తేదీన విద్యార్థిని ఆమె తల్లిదండ్రులు పాఠశాలకు తీసుకెళ్లగా కిడ్నీ స్టోన్ పూర్తిగా తగ్గిన తర్వాతనే పాఠశాలకు రావాలని పాఠశాల ప్రిన్సిపల్ చెప్పడంతో ఇంటికి వెళ్లారు.. ఇరవై రోజుల నుండి తను ఆరోగ్యంగా ఉన్నానని పాఠశాలకు వెళ్తానని చెప్పినప్పటికీ కూడా తనను పాఠశాలకు రానివ్వడం లేదని విద్యార్థిని కన్నీరు మున్నీరయింది తన కూతురూను పాఠశాలలో చేర్పించేలా చూడాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ కు తమ గోడును విద్యార్థిని మనస్విని,తల్లిదండ్రులు ఎల్లం జ్యోతిచెప్పుకున్నారు.

### సర్వైకల్ క్యాన్సర్ నివారణకు

## హెచ్‌పివి వ్యాక్సిన్ దోహదం

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో పెద్ద ఆరోగ్య సమస్యగా ఉన్న సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మెదక్ జనరల్ ఆసుపత్రి లో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 15 సంవత్సరాల లోపు బాలికలకు జనరల్ ఆసుపత్రి , ఏరియా ఆసుపత్రుల్లో హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.ఈ బాలికలందరికీ ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమం కాలంలో ఉచితంగా వ్యాక్సినేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.బాలికల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రుల సమక్షంలోనే ఈ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్ ,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డాక్టర్ శివదయాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ప్రశాంత్ ఉపాధ్యక్షుడిగా జంగిడి కృష్ణ



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు గురువారం కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా కుడి చనం ప్రశాంత్ ఉపాధ్యక్షుడిగా జింగిటి కృష్ణ కార్యదర్శిగా బాలరాజ్ సలహాదారులుగా పోచయ్య కోశాధికారిగా మంద సోమశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంపూర్ గ్రామ లో ఉన్న ముదిరాజ్ కులస్తులకు అందుబాటులో ఉంటూ పెద్దమ్మతల్లి వార్షికోత్సవాలు ఘనంగా జరుపుతామని పేర్కొన్నారు రాజకీయాలకు అతీతంగా అన్ని రంగాలు ముదిరాజులు ముందుండాలని తెలిపారు అనంతరం పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగమేశ్వర్ గ్రామస్తులు రాజు సాయిరాం రాము యాదగిరి నాగరాజ్ మధు రవి ముదిరాజ్ తో పలువురు పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అంబులెన్సులో బ్రెయిన్-డెడ్ మహిళ

**- 'భారీ కుదుపు'తో తిరిగివచ్చిన ప్రాణం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్ జిల్లాలో ఒక ఆశ్చర్యకరమైన ఘటన చోటుచేసుకుంది. బ్రెయిన్–డెడ్ అయినట్లు భావించి, ఆశలు వదులుకుని ఇంటికి తీసుకెళ్తున్న ఒక మహిళ, అంబులెన్స్ ప్రయాణంలో తగిలిన ఒక భారీ కుదుపు వల్ల తిరిగి స్పృహలోకి వచ్చింది.బాధితురాలు పిలిభిత్ జిల్లాకు చెందిన బింజా కున్వర్. ఆమె స్థానిక జిల్లా కోర్టులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.సంఘటన: ఫిబ్రవరి 22న ఇంట్లో పని చేసుకుంటుండగా ఆమె అకస్మాత్తుగా కింద పడిపోయారు. మెరుగైన చికిత్స కోసం బరేలీలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మూడు రోజుల పాటు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించినప్పటికీ, ఆమె కోలుకునే అవకాశాలు లేవని, బ్రెయిన్–డెడ్ అయిందని వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను ఇంటికి తీసుకువెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఫిబ్రవరి 24న అంబులెన్సులో ఇంటికి తీసుకెళ్తుండగా, బరేలీ–హరిద్వార్ జాతీయ రహదారిపై ఒక భారీ గుంత కారణంగా వాహనం గట్టిగా కుదుపునకు గురైంది. ఆ వెంటనే అపస్మారక స్థితిలో ఉన్న ఆమె ఒక్కసారిగా ఊపిరి తీసుకోవడం ప్రారంభించి, కళ్లు తెరిచారు.?ప్రస్తుత పరిస్థితి: వెంటనే ఆమెను తిరిగి ఆసుపత్రికి తరలించారు. ఆమె శరీరంలో విషపూరిత అంశాలు ఏవైనా ఉన్నాయేమో అని పరీక్షించిన వైద్యులు చికిత్స అందించారు. దాదాపు 12 రోజుల చికిత్స తర్వాత ఆమె ఇప్పుడు పూర్తిగా కోలుకున్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పోస్ట్‌కార్డు ఉద్యమం

**- జగిత్యాల న్యాయవాది : నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి**




**మెట్ పల్లి (ప్రశ్న న్యూస్)** ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోరాడతానని తెలిపారు.జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి బార్ అసోసియేషన్ నిర్వహించిన సమావేశంలో పాల్గొని ఆయన "పోస్ట్ కార్డు ఉద్యమం" ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్లాస్టిక్ నిషేధం అంశం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లేలా ప్రతి న్యాయవాది పోస్ట్‌కార్డు రాసి పంపాలని సూచించారు.మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రారంభించిన ప్లాస్టిక్ రహిత సమాజ ఉద్యమం అభినందనీయమని, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అవసరమన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున్, మగ్గిడి వెంకట నర్సయ్య, కోటగిరి వెంకటస్వామి, దయాకర్ వర్మ, ఓగులపు శేఖర్, అలాల సత్యనారాయణ, వంగరి గంగ రాజం, పులి నర్సయ్య, బక్కూరి రమేష్, మ్యాన నరహరి, హరిభూషన్, చింతకుంట శంకర్, అందె సంజయ్, తరి పురుషోత్తం పాల్గొన్నారు

## ప్రజా సమస్యలే ప్రధానంగా గుర్తించండి

**- విద్యుత్ శాఖకు భారీ బడ్జెట్ కేటాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.**

**- అన్నదాతల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం కావాలి.**

**- విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యక్ష సమీక్ష సమావేశం.**



తెలంగాణ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా విద్యుత్ శాఖకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ బడ్జెట్ కేటాయిస్తోందని, అందులో వనపర్తి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టిసారించి ముందుకెళుతున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు. విద్యుత్ నియంత్రికలు ఏర్పాటు, విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్, విద్యుత్ లైన్ లో ఏర్పాటు, వనపర్తి పెబ్బేరు మున్సిపాలిటీలలో చేపట్టిన రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా విద్యుత్ లైన్ లో ఏర్పాట్లు వారు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు.క్షేత్రస్థాయిలో పనిచేసే ఏఇ లు చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం తమ వద్దకు వచ్చే రైతులను గ్రామస్తులను నాయకులను అశ్రద్ధ చేయవద్దని వారి సమస్యను అప్పటికప్పుడే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్న అధికారుల నిర్లక్ష్యం వలన చేసే పనిలోకి కూడా గుర్తింపు లేకుండా పోతుందని వారన్నారు వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు నిబద్ధతతో విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, విద్యుత్ శాఖ అధికారులు ఎాఇ తిరుపతయ్య, ఆఇ శ్రీనివాస్, వెంకట శివరామ్, ఎఆఇ శ్రీనివాస్, శంకర్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### హెచ్ పి వి వ్యాక్సినేషన్ ప్రారంభించిన

## ఎంపీపీ వీరనారాయణరెడ్డి



**బ్రహ్మంగారిమఠం** బి.మఠం లో హెచ్.పి.వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన బి.మఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి మండల టిడిపి అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహా గౌడ్ మరియు వారి బృందం.ఇందులో పాల్గొన్న డాక్టర్ సంపత్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ పుష్ప రాజ్,హెల్త్ అసిస్టెంట్లు మాధవ వెంకటరెడ్డి,ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్లు జోష్నా,విజయ,ఏం ఎల్ హెచ్ పి లు ప్రియాంక,భార్గవి మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరులో నేడు ఎమ్మెల్యే కార్యాలయం ప్రారంభోత్సవం

**- ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఓ**



**కడప** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నియోజకవర్గ ప్రజలకు శుభవార్త తెచ్చారు.శుక్రవారం నుండి మైదుకూరులో ఎమ్మెల్యే కార్యాలయం ప్రారంభమవుతుందని మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారని ఆయన కార్యాలయం వర్గాలు తెలిపారు.భారతదేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే కార్యాలయం ప్రారంభమవుతుందన్నారు. రేపటినుండి ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు.కార్యాలయంలో నలుగురు సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు..ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో కార్యాలయంలో సిబ్బందికి సమర్పించండన్నారు.నలుగురు సిబ్బందికి పర్యవేక్షణకు మరొక వ్యక్తి నీ నియమించడం జరిగిందన్నారు..మైదుకూరు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు ,ప్రొద్దుటూరుకు రావాల్సిన అవసరం లేదు మైదుకూరు ఎమ్మెల్యే కార్యాలయం కూ రండి అక్కడే మీ సమస్యలు పరిష్కరించబడుతుందన్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు.ప్రతి సమస్య ఎమ్మెల్యే కార్యాలయం లాగిన్ నుండి అధికారులకు పంపించడం జరుగుతుంది సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.నేను కూడా మైదుకూరు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. ఈ అవకాశాలను నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలందరూ కూడా ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**బ్రహ్మంగారిమఠం** కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలో వైఎస్ఆర్సిపి ఆవిర్భవించి నేటికీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగామండలకేంద్రంలోని ఐదు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు మేకల రత్న కుమార్ యాదవ్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బండి సుబ్బరాజా ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఆవిష్కరించి భారీ కేకును కోసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రత్నకుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని పేద బడుగు బలహీన వర్గాలను ఆదుకుంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, మండల ఉపాధ్యక్షులు శివారెడ్డి, సుబ్బారెడ్డి, గాజుల రామయ్య,దుగ్గిరెడ్డి, సోమయ్య, జోగయ్య, రమణారెడ్డి, మాలపాటి చంద్ర ,నాగార్జున, ఆలివర్, బి వి రమణా రెడ్డి, వీర, బాలకృష్ణ,వీర నారాయణ రెడ్డి, సిద్ధారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి, రామ గురివి రెడ్డి, రమేష్ రెడ్డి, నరసింహారెడ్డి, ఎల్లటూరు శివ, వెంకటేష్, శ్యామ్ సుందర్ రెడ్డి,బ్రహ్మయ్యా, నారాయణరెడ్డి,సన్నెబోయిన నారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం

**ఉయ్యాలవాడ** ఉయ్యాలవాడ మండలం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది.ఉయ్యాలవాడ మండలానికి చెందిన ప్రజలు ఇల్లు లేని వారు, స్థలాలు లేని వారు ఇలా పలు సమస్యలపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు అర్జీలు ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడి వారి సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేశారు.ఉయ్యాలవాడ మండలం కు సంబంధించి ఎక్కువ శాతం రైతులు ఉన్నారని వారికి కచ్చితంగా నీటిని అందించాలని అసెంబ్లీలో కూడా చర్చించడం జరిగిందని, అలాగే మన రాయలసీమకు సంబంధించి వరి పైరే కాకుండా రైతులు ఆర్టికల్చర్ వేసేలాగా చూడాలని అలాగే రాయలసీమ ప్రాంతానికి ఆర్టికల్చర్ కింద 30 వేల కోట్లు కేటాయించడం జరిగిందని ఈ 30 వేల కోట్లతో ఆర్టికల్చర్ డెవలప్మెంట్ కోసం గానీ ఏదైనా పరిశ్రమల కోసం అన్ని విధాలుగా చర్చలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ మండల ప్రభుత్వ అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరించిన: టిటిడి ఈవో





తిరుపతి (ప్రశ్న న్యూస్) తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఈవో ఎం.రవిచంద్ర గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, మార్చి 17 నుండి 25వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మార్చి 16న అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు.మార్చి 19న ఉగాది ఆస్థానం, మార్చి 27 నుండి 29వ తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలు, మార్చి 30 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు తెప్పోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఈవో కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఆలయ సిబ్బంది , అర్చకులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలి**

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ సుభాష్ నగర్‌లోని కార్మిక భవన్‌లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అంగన్వాడీ కార్మికుల సమస్యలపై మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలను రిటైర్ చేసి రెండు సంవత్సరాలు గడిచిపోయినా ఇప్పటికీ వారికి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందించకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కారణంగా అంగన్వాడీ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, ఆయా పోస్టులను భర్తీ చేయడంలో చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని, అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.అంగన్వాడీ సిబ్బందికి సమీప కేంద్రాలకు ట్రాన్స్‌ఫర్ అయ్యే అవకాశం కల్పించాలని, అర్హత ఉన్న టీచర్లు, ఆయాలకు ప్రమోషన్లు ఇవ్వాలని, బోన్ టెస్ట్ ద్వారా అర్హత ఉన్న వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. అలాగే అంగన్వాడీ టీచర్‌కు రూ.1 లక్ష, ఆయాకు రూ.50 వేల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, ఆయాలు లేని కేంద్రాల్లో వెంటనే ఆయాలను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వావిలాల శంకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా అనాథ వృద్ధాశ్రమంలో

# వృద్ధురాలి మృతి : అంత్యక్రియలు

**- వృద్ధాశ్రమ నిర్వాహకులు : గడ్డం తిరుమల - శ్రీనివాస్**



**తంగళ్ళపల్లి ( ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం, ఓబులాపూర్ గ్రామంలోని అమ్మా అనాథ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న సుంకే రామవ్వ (87) గురువారం ఉదయం సహజ మరణం పొందింది.సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్ ప్రాంతంలో సుంకే రామవ్వ తన భర్త రాములు తో కలిసి సుమారు 30 సంవత్సరాల పాటు కిరాయికి నివసించింది. ఎనిమిది సంవత్సరాల క్రితం భర్త రాములు మరణించడంతో ఆమె ఒంటరిగా జీవనం కొనసాగించింది.కొంతకాలంగా ఆరోగ్యం క్షీణించడంతో జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు సుమారు 8 నెలల క్రితం ఆమెను తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలోని అమ్మా అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు.ఈ నెల 12వ తేదీ గురువారం ఉదయం 8.30 గంటలకు సుంకే రామవ్వ సహజ మరణం చెందింది. విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా సంక్షేమ అధికారి, సంబంధిత ఎస్ఐ, గ్రామ కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సమాచారం అందించారు. అనంతరం ఆమె దూరపు బంధువులను పిలిపించి సుంకే రామవ్వకు ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గడ్డం కృష్ణవంశీ,గడ్డం దిలీప్ కుమార్,గ్రామ పంచాయతీ సిబ్బంది రాజమ్మ,దూరపు బంధువులు పాల్గొన్నారు. అంత్యక్రియలను అమ్మా అనాథ వృద్ధాశ్రమం నిర్వాహకులు గడ్డం తిరుమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# 10వ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన కౌన్సిలర్



**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )** మూడుచింతల పల్లి మున్సిపాలిటీ పొన్నాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు 12వ వార్డు కౌన్సిలర్ మౌనిక శివ వీర ప్రసాద్ పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల, ఛైర్మన్ అజయలక్ష్మి, 11వ వార్డ్ కౌన్సిలర్ కొలాసు రాజు, మున్సిపాలిటీ నాయకులు సతీష్ రెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పిట్టల రమేష్, మాజీ వార్డు మెంబర్ శివ శంకర్, నాయకులు తలారి క్రిష్ణ, మైనబోయిన పాపయ్య, మైనబోయిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# 21వ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**- కౌన్సిలర్ రాజిగల లతా భూపాల్**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) తనపై నమ్మకం నుంచి గెలిపించిన వాడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వాడు అభివృద్ధికి కృషి చేస్తానని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ 21 వార్డు రాజిగల లతా భూపాల్ పేర్కొన్నారు. గురువారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ 21 వార్డు లో రూ.7 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ రాజిగల్ల లతా భూపాల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన వార్డు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, దశలవారీగా వార్డు అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. వార్డులో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలనర్సింహా, నాయకులు ఆర్.నర్సింహులు, మాజీ వార్డు సభ్యులు బిక్షపతి, నర్సింహా, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల యువతలో స్నేహభావం పెరుగుతుంది

**- మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** క్రీడల వల్ల యువతలో మంచి స్నేహభావం పెరుగుతుందని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి పరిధి లోని మేడ్చల్ డివిజన్, పూడూరు - కిష్టాపూర్ డివిజన్లకు చెందిన యువకులకు మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడ్చల్ వారియర్స్ క్రికెట్ వారియర్స్ ఛాంపియన్ షిప్ పోటీలు ముగిశాయి. ఈ ఛాంపియన్ షిప్ లో విజేతలకు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మాజీ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీల వల్ల యువకుల్లో స్ఫూర్తిని నింపుతుందని వారిలో ఉన్న ప్రతిభను బయటకి తీస్తుందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలు చేపట్టి యువకులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వా రవి ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉద్దండపురం సత్యనారాయణ, మేడ్చల్ మండల అధ్యక్షులు రమణా రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివశంకర్, మాజీ ఉపసర్పంచ్ బొక్క రఘుపతి రెడ్డి, చంద్రయ్య గౌడ్, గర్ధస్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్‌లో సర్పంచ్ కనుకయ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా విలాసాగర్ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య అధ్యక్షతన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో స్త్రీరోగ నిపుణులు, చిన్నపిల్లల వైద్యులు, కంటి, దంత, ఎముకల మరియు జనరల్ వైద్య నిపుణులు పాల్గొని గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, ప్రత్యేక వైద్యులు, ఇతర సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మోసం కేసులో ఇద్దరికి 3 సంవత్సరాల జైలు శిక్ష

**- వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మోసం కేసులో ఇద్దరు నిందితులకు కోర్టు శిక్ష విధించిందని వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం, హన్మాజిపేట గ్రామానికి చెందిన కనపర్తి నారాయణతో పాటు మరో 24 మంది రైతులను "ఉషా ఎయిర్‌లైన్స్ ప్రైవేట్ లిమిటెడ్" పేరిట సంస్థలో పెట్టుబడి పెడితే మూడు సంవత్సరాల్లో మూడు రెట్లు డబ్బులు ఇస్తామని నమ్మించి వెగ్గలం రవికాంత్, దేవరపల్లి సంజీవ రెడ్డి మోసం చేసినట్లు కేసు నమోదైంది.ఈ కేసులో వేములవాడ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు నిందితులకు ఒక్కొక్కరికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.50 వేలు జరిమానా విధించింది. అదేవిధంగా ఫిర్యాదుదారుడికి ఇద్దరు నిందితుల నుండి కలిపి రూ.2 లక్షలు పరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చిందని సీఐ వెల్లడించారు.

# సోషల్ మీడియాపై పోలీసుల నిఘా: ఎస్ ఐ కే రాహుల్ రెడ్డి



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ మొదలైన వాటిలో వ్యక్తిగతంగా, మతవిద్వేషాలకు, రాజకీయాలకు,మరే ఇతర సంబంధించిన ఫెక్ మెసేజ్ లు, వీడియోలు, ప్రజలెవరూ పోస్ట్ లు చేయడం,ఫార్వార్డ్ చేయడం చేయవద్దని, దూషించుకోరాదని, ఒకవేళ ఎవరైనా ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించి ఫార్వార్డ్ చేసిన పోస్ట్ చేసిన వారితో పాటుగా గ్రూప్ ఆడ్మిన్ లపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయిని ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ కే రాహుల్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరు ఎలాంటి ఉద్వేగాలకు లోనూ కాకుండా సంయమనం పాటిస్తూ శాంతి భద్రతల సంరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.

# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి :కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) ఈ నెల 14 వ తేదీ నుంచి జిల్లాలో నిర్వహించే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు ఈ నెల14 వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు నిర్వహించనున్నారని తెలిపారు. 7,317 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద పరీక్ష జవాబు పత్రాలను ప్రశ్నపత్రాలను తరలించే సమయంలో పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

పరీక్ష జరుగుతున్నంత సేపు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు.విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష సమయం అనుకూలంగా తగినంత బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షలు కొనసాగే సమయంలో సమీప జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.ప్రతి పరీక్ష కేంద్రంలో వసతులను ఏర్పాటు చేయాలని, ఏఎన్ఎం ను అందుబాటులో ఉంచి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా ప్రదేశాల్లో వెళ్లే ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలని తెలిపారు. సమావేశంలో ఏఎస్పీ చంద్రయ్య, డీటీఓ నవీన్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, ఆర్టీసీ, పోస్టల్, వైద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో బస్తీ బాట చేపట్టిన భావన గౌడ్



**నాచారం(ప్రశ్న న్యూస్)** నాచారం హెచ్ఎంటి నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు భావన గౌడ్ ఆధ్వర్యంలో బస్తీ బాట నిర్వహించారు. సాయి బాబా గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించి బస్తీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సాయి నగర్ కాలనీ లో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం తో పాటు, ప్రభుత్వ అందిస్తున్న పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కాలని లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టి కి తీసుకొనివస్తే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని కాలని వాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రెడ్డి, కృష్ణ యాదవ్, సునీల్ రెడ్డి, ఫిరోజ్, అజీమ్, శంకర్ గౌడ్, శేషు, నరేష్,మహేందర్, భీం, చింటూ, శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## అందుకే బాలీవుడ్‌ను
# వదిలేశా!

కెరీర్ గొప్ప దశలో ఉన్నప్పుడే బాలీవుడ్‌కు గుడ్‌బై చెప్పి హాలీవుడ్ వైపు అడుగులు వేసింది అగ్ర కథానాయిక ప్రియాంకచోప్రా. వరుస విజయాల్లో ఉన్నప్పుడు హిందీ చిత్రసీమను వదిలి వెళ్లడం సరైన నిర్ణయం కాదనే మాటలు వినిపించాయి. అయినా అవేవీ లెక్కచేయకుండా హాలీవుడ్‌లో అడుగుపెట్టి గ్లోబల్ స్టార్‌గా ఎదిగింది ప్రియాంకచోప్రా. బాలీవుడ్‌లో సూపర్‌ఫామ్‌లో ఉన్నప్పుడు హాలీవుడ్‌కు ఎందుకు వెళ్లాల్సి వచ్చిందనే విషయంపై తాజా ఇంటర్వ్యూలో ఈ భామ స్పందించింది. కంఫర్ట్‌జోన్ నుంచి బయటపడినప్పుడే నిజమైన సక్సెస్‌ను చూస్తామని, రిస్క్ అని తెలిసినా తాను ధైర్యంగా హాలీవుడ్‌లోకి వెళ్లానని చెప్పింది. 'నాకెందుకో హిందీ సినిమా పరిధి చాలా చిన్నగా అనిపించింది. అప్పటికే ఐశ్వర్యరాయ్‌లాంటి తారలకు హాలీవుడ్‌లో మంచి గుర్తింపు వుంది. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని హాలీవుడ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకున్నా. నటిగా నా పరిధిని విస్తరించుకోవాలనే తపనతో పాటు సినిమాలపరంగా కొత్త ప్రపంచాన్ని వీక్షించాలనే పట్టుదలే హాలీవుడ్ వైపు ఆకర్షించింది. కష్టపడే తత్వం, నా శక్తిసామర్థ్యాలపై నమ్మకమే నన్ను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టింది' అని చెప్పింది ప్రియాంకచోప్రా. ఇటీవలే యాక్షన్ థ్రిల్లర్ 'ది బ్లఫ్' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది ప్రియాంక. ప్రస్తుతం ఈ భామ తెలుగులో మహేష్‌బాబు సరసన 'వారణాసి' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే.

## సీక్వెల్ రిలీజ్ ముందు
# సంచలనం..

### 500 స్క్రీన్లలో రీ-రిలీజ్‌కి సిద్ధమైన దురంధర్ చిత్రం



యాక్షన్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు చిత్రబృందం అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చింది. బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ దురంధర్ మళ్లీ థియేటర్లలోకి రీ-ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాకు కొనసాగింపుగా వస్తున్న మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ దురంధర్ : ది రివెంజ్ విడుదలకు ముందు ప్రేక్షకులను మళ్లీ అదే యాక్షన్ మూడ్‌లోకి తీసుకెళ్లేందుకు మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నారు. జియో స్టూడియోస్, బీ62 స్టూడియోస్ సంయుక్తంగా రూపొందించిన ఈ సినిమా మొదటి భాగం విడుదలైనప్పుడు భారీ విజయాన్ని అందుకుంది. స్పై థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం యాక్షన్ సీక్వెన్స్‌లు, స్టైలిష్ ప్రెజెంటేషన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు సీక్వెల్ రిలీజ్‌కు ముందు మొదటి భాగాన్ని ప్రపంచవ్యాప్తంగా దాదాపు 500 స్క్రీన్లలో రీ-రిలీజ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇండియాలో సుమారు 250 స్క్రీన్లలో మార్చి 12 నుంచే సినిమా మళ్లీ ప్రదర్శితం అవుతోంది. అలాగే ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా మరో 250 థియేటర్లలో మార్చి 13 నుంచి 'దురంధర్' ప్రేక్షకుల ముందుకు రానుంది. ముఖ్యంగా నార్త్ అమెరికాలోనే దాదాపు 185 స్క్రీన్లలో ఈ సినిమా ప్రదర్శితమవుతుండటం విశేషం. ఇండియాలో సూపర్ హిట్ సినిమాలను రీ-రిలీజ్ చేయడం ఇటీవల సాధారణంగా మారిపోయింది. అయితే ఒక హిందీ సినిమాను ఓవర్సీస్ మార్కెట్‌లో ఇంత పెద్ద స్థాయిలో మళ్లీ రిలీజ్ చేయడం చాలా అరుదుగా జరుగుతుంది. నార్త్ అమెరికా మార్కెట్‌లోనే 185 స్క్రీన్లలో ప్రదర్శన ఉండటం ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా భావిస్తున్నారు. మొదటి భాగాన్ని పెద్ద తెరపై మళ్లీ చూసి, వెంటనే సీక్వెల్‌ను ఆస్వాదించే అవకాశం రావడం అభిమానులకు పండగలాంటిదిగా మారింది. దీంతో ఫ్యాన్స్ కూడా థియేటర్లకు పెద్ద సంఖ్యలో వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక సీక్వెల్ 'దురంధర్: ద రివేంజ్' విడుదలను కూడా మేకర్స్ భారీ స్థాయిలో ప్లాన్ చేశారు. గ్లోబల్ రిలీజ్‌కు ఒకరోజు ముందుగా, అంటే మార్చి 18న అమెరికా, కెనడాలో ప్రత్యేక ప్రీమియర్ షోలు నిర్వహించనున్నారు. ఈ ప్రీమియర్స్‌ను ప్రీమియం లార్జ్ ఫార్మాట్ (గాఖీ) స్క్రీన్లు, డాల్బీ అట్మాస్ వంటి అత్యాధునిక సౌండ్ టెక్నాలజీలతో ప్రదర్శించనున్నారు. ఇప్పటికే పలు నగరాల్లో ఈ ప్రీమియర్ షోల టికెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయని సమాచారం. ఈ భారీ యాక్షన్ డ్రామాను ప్రముఖ దర్శకుడు ఆదిత్య ధర్ తన ప్రత్యేక విజన్‌తో తెరకెక్కించారు. చిత్రాన్ని జ్యోతి దేశ్‌పాండే, లోకేష్ ధర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఉగాది, ఈద్ పండుగల సందర్భంగా మార్చి 19, 2026న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. హిందీతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది .

## అక్షయ్ కుమార్ 'భూత్ బంగ్లా'
# టీజర్ విడుదల

బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్, దర్శకుడు ప్రియదర్శన్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ హారర్-కామెడీ చిత్రం 'భూత్ బంగ్లా'. సుమారు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి.




అయితే తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'భూల్ భులైయా' వంటి క్లాసిక్ సినిమాను గుర్తు చేస్తూ, భయం మరియు నవ్వుల మేళవింపుతో ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మంగళపూర్ అనే గ్రామంలోని 'వధుసురుడు' అనే మిస్టరీ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని టీజర్ ద్వారా చిత్ర బృందం స్పష్టం చేసింది. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్‌తో పాటు టబు, పరేష్ రావల్, రాజ్‌పాల్ యాదవ్, వామిఖ గబ్బి, మిథిలా పాల్కర్ వంటి భారీ తారాగణం నటిస్తుండగా, ప్రీతమ్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్‌గా విడుదల కాబోతుంది.

## ఆమిర్ ఖాన్ తనయుడితో
# సాయి పల్లవి రొమాన్స్..
## 'ఏక్ దిన్' ట్రైలర్ విడుదల




బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ మరియు సౌత్ సెన్సేషన్ సాయి పల్లవి జంటగా నటించిన క్రేజీ చిత్రం 'ఏక్ దిన్'. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. హీరోయిన్ కేవలం ఒకే ఒక రోజు హీరోతో ప్రేమలో గడపాలనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం ద్వారా సాయి పల్లవి హిందీ తెరకు పరిచయం కాబోతోంది. రామ్ సంపత్ సంగీతం, అరిజిత్ సింగ్ గాత్రం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 1, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది.

# విజయ్ టీంకు బిగ్ షాక్..

### జననాయగన్ భారీ ఓటీటీ డీల్ రద్దు..!




కోలీవుడ్ స్టార్ యాక్టర్ దళపతి విజయ్ టైటిల్ రోల్ పోషిస్తోన్న మూవీ జన నాయగన్ . కార్తీ (ఖాకీ) ఫేం హెచ్ వినోథ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలుగులో ప్రజల నాయకుడు టైటిల్‌తో రిలీజ్ కానుంది. జన నాయగన్ ముందుగా నిర్ణయించిన ప్రకారం జనవరి 9నే ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ బోర్డ్ సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో నిలిచిపోయింది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియో జననాయగన్ ఓటీటీ డీల్‌ను రద్దు చేసుకుందన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. 2026 పొంగళ్ కానుకగా ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం సెన్సార్ వివాదంతో వాయిదా పడ్డ విషయం తెలిసిందే. తాజా టాక్ ప్రకారం అమెజాన్ ప్రైం వీడియో జననాయగన్ పోస్ట్ థియాట్రికల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను రూ.120 కోట్లకు దక్కించుకోగా.. ఇప్పుడు మాత్రం ఆ డీల్‌ను రద్దు చేసుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో జననాయగన్ రిలీజ్‌పై క్లారిటీ లేకుండా పోయింది.సినిమాలో కొన్ని సన్నివేశాలు మతపరమైన బావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని.. ఆర్మీ దళాలను సమస్యాత్మక కోణంలో చూపించారని సీబీఎఫ్‌సీ సెన్సార్ సర్టిఫికెట్‌ను జారీ చేయలేదు. ప్రస్తుతం ఈ మూవీ రివైజింగ్ కమిటీ ముందు ఉంది. రాబోయే రోజుల్లో రివైజింగ్ కమిటీ సినిమా చూడనుందని తెలుస్తోంది. ఆ తర్వాత సెన్సార్‌పై క్లారిటీ వచ్చే అవకాశాలున్నట్టు ఇన్‌సైడ్ టాక్. నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి లైన్‌లో ఉండబోతున్న ఈ చిత్రానికి హెచ్ వినోథ్ దర్శకత్వం వహించాడు. పూజా హెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మమితా బైజు కీ రోల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రకాష్ రాజ్, నరైన్, ప్రియమణి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీ నేపథ్యంలో చివరి సినిమాగా వస్తోంది జననాయగన్.

## తన తల్లి పాత ఆడియో క్లిప్‌ను బయటకు తీసి,
# వివాదం సృష్టిస్తున్న వారిపై రష్మిక ఫైర్



నటి రష్మిక మందన్న తన వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న అసత్య ప్రచారాల పట్ల అత్యంత కఠినమైన నిర్ణయం తీసుకున్నారు. నటుడు విజయ్ దేవరకొండతో వివాహం జరిగిన కొద్ది రోజులకే, ఎనిమిదేళ్ల క్రితం నాటి తన తల్లి ఆడియో క్లిప్‌ను కావాలనే బయటకు తీసి వివాదం సృష్టించడంపై ఆమె తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత ఎనిమిదేళ్లుగా తనపై జరుగుతున్న వ్యక్తిగత దాడులను మౌనంగా భరించానని, అయితే ఇప్పుడు తన కుటుంబాన్ని కూడా ఇందులోకి లాగడం అన్ని హద్దులను దాటడమేనని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరి అనుమతి లేకుండా ప్రైవేట్ సంభాషణలను రికార్డ్ చేయడం, అందులోని కొంత భాగాన్ని మాత్రమే వాడుకుని తప్పుడు అర్థాలు వచ్చేలా ప్రచారం చేయడం తన ప్రైవసీకి భంగం కలిగించడమేనని రష్మిక స్పష్టం చేశారు. వ్యూస్ కోసం ఒకరి గౌరవాన్ని తాకట్టు పెట్టే ధోరణిని ఇకపై సహించేది లేదని హెచ్చరించారు. తప్పుడు వార్తలు, ఆ ఆడియో క్లిప్‌ను ప్రచారం చేస్తున్న వారికి ఆమె 24 గంటల సమయాన్ని నిర్దేశించారు. ఈ గడువులోగా వాటిని తొలగించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని సంబంధిత వ్యక్తులకు, మీడియా సంస్థలకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. రష్మిక తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సోషల్ మీడియాలో భారీ మద్దతు లభిస్తోంది. సినీ తారల వ్యక్తిగత జీవితాలను సాకుగా చూపి వేధింపులకు గురిచేసే ధోరణికి అడ్డుకట్ట వేయాలని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా కొత్త జీవితాన్ని ప్రారంభించిన శుభ సమయంలో ఇలాంటి వివాదాలు సృష్టించడం అమానుషమని పలువురు సినీ ప్రముఖులు కూడా ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. 2016లో కన్నడ సినిమా 'కిరిక్ పార్టీ' సినిమా సమయంలో రష్మిక, కన్నడ నటుడు రక్షిత్ శెట్టి ప్రేమలో పడ్డారు. 2017లో వీరు నిశ్చితార్థం చేసుకున్నారు. అయితే 2018లో వారు విడిపోయారు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఆడియోలో.. ఆ సమయంలో రష్మిక ఎదుర్కొన్న వేధింపుల గురించి ఆమె తల్లి మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది. దాదాపు ఎనిమిదేళ్ల క్రితం నాటి ఈ సంభాషణను, ఇప్పుడు తన పెళ్లి జరిగిన శుభసమయంలో కావాలనే బయటపెట్టడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 100 డయల్ సేవలు దుర్వినియోగం చేసిన వ్యక్తిపై కేసు

**- రిమాండ్‌కు తరలింపు**

**- గంభీరావుపేట సబ్ ఇన్స్పెక్టర్ : అనిల్ కుమార్**



**గంభీరావుపేట (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,గంభీరావుపేట మండలం,నర్మాల గ్రామానికి చెందిన రాజబోయిన కృష్ణకాంత్ అనే వ్యక్తిపై 100 డయల్ సేవలను దుర్వినియోగం చేసినందుకు పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.
పోలీసుల వివరాల ప్రకారం, తేదీ 11 మార్చి 2026 అర్ధరాత్రి సమయంలో రాజబోయిన కృష్ణకాంత్ అనవసరంగా పలుమార్లు 100 డయల్‌కు ఫోన్ చేసి, ఎలాంటి గొడవ జరగకపోయినా జరిగినట్లు తప్పుడు సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతని ఇంటికి వెళ్లగా, అక్కడ బ్లూకోట్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించినట్లు తెలిపారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై అనిల్ కుమార్ వెల్లడించారు.ఈ సందర్భంగా గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన 100 డయల్ సేవలను దుర్వినియోగం చేయకూడదని హెచ్చరించారు. తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా సేవలను దుర్వినియోగం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.అత్యవసర సేవలను బాధ్యతగా వినియోగించాలని ప్రజలకు ఎస్సై సూచించారు.

## శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగానికి మార్చి 14న అంకురార్పణ. టీటీడీ

**- మార్చి 15న పుష్పయాగ మహోత్సవం**




**శ్రీనివాసమంగాపురం(ప్రశ్న న్యూస్)** శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్పయాగానికి మార్చి 14వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు.మార్చి 15న పుష్పయాగం సందర్భంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. అనంతరం సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను అనుగ్రహంచనున్నారు.ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం.మార్చి 14వ తేదీ నుండి శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద భక్తులకు టికెట్లు అందుబాటులో ఉంటాయి. గృహస్తులు(ఇద్దరు) రూ.516/- చెల్లించి టికెట్ కొనుగోలుచేసి పుష్పయాగంలో పాల్గొనవచ్చు. పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 15న నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.

## టిటిడి పంచగవ్య ఉత్పత్తులను మరింత పెంచుతాం

**- ఉత్పత్తుల పంపిణీపై ప్రత్యేక దృష్టి**

**- టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్**



తిరుపతి (ప్రశ్న న్యూస్) టిటిడి పంచగవ్య ఉత్పత్తులను మరింతగా పెంచి, భక్తులకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటున్నామని టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్ తెలిపారు. అలిపిరి సమీపంలోని నమామి గోవింద పంచగవ్య ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని ఆయన గురువారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టిటిడి ఆధ్వర్యంలో దేశీయ ఆవుల మూత్రం, పేడ, పాలు, నెయ్యి, పెరుగుతో సుమారు 15 రకాల పంచగవ్య ఉత్పత్తులను తయారు చేస్తున్నామని చెప్పారు. సహజమైన విధానంలో, భక్తులకు ఉపయోగకరంగా ఉండేలా మరింత నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు.పంచగవ్య ఉత్పత్తుల తయారీతో పాటు, ఇండెంట్ ప్రకారం సరఫరా చేయడం ఉత్పత్తి విస్తరణపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. టిటిడి సమాచార కేంద్రాల ద్వారా ఈ ఉత్పత్తుల అమ్మకాలను మరింత పద్ధతిగా నిర్వహించేందుకు కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు.నాసల్ డ్రాప్స్, హెర్బల్ ఫ్లోర్ క్లీనర్, నందిని గౌ ఆర్క్, లాగ్స్, చూర్ణం, ధూప్ స్టిక్స్, ధూప్ కోన్స్, విభూది, హెర్బల్ టూత్ పౌడర్, హెర్బల్ ఫేస్ ప్యాక్, హెర్బల్ సోప్, హెర్బల్ షాంపూ వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నామని చెప్పారు. కోయంబత్తూరుకు చెందిన ఆశీర్వాద్ ఆయుర్వేద సంస్థ సాంకేతిక సహకారంతో ఈ పంచగవ్య ఉత్పత్తులను టిటిడి తయారు చేస్తోందని చెప్పారు. పంచగవ్య ఉత్పత్తుల వల్ల కలిగే ప్రయోజనాలపై భక్తులకు అవగాహన కల్పించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.భక్తులకు ఎక్కువ డిమాండ్ ఉన్న ఉత్పత్తులను గుర్తించి వాటి ఉత్పత్తిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ ఉత్పత్తులపై విస్తృత ప్రచారం కూడా చేపడుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా పంచగవ్య ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను పరిశీలించిన జేఈవో పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గోశాల డైరెక్టర్ డా. ఎ.వి.ఎన్. శివకుమార్, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డా. రేణు దీక్షిత్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అలిపిరి వద్ద భక్తుల లగేజి కౌంటర్‌ను పరిశీలించిన: టీటీడీ ఈవో



తిరుపతి (ప్రశ్న న్యూస్) తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అలిపిరి వద్ద ఏర్పాటు చేసిన లగేజి డిపాజిట్ కౌంటర్ పనితీరును టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర పరిశీలించారు. టిటిడి సివిఎస్వో కేవీ మురళీకృష్ణ తో కలిసి గురువారం టిటిడి ఈవో తనిఖీలు నిర్వహించారు.భక్తులు అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు వెళ్లే సమయంలో తమ లగేజిని కౌంటర్‌లో డిపాజిట్ చేయగా, వాటిని భద్రంగా తిరుమలకు తరలించే విధానంపై అధికారులు ఈవోకు వివరించారు. లగేజి డిపాజిట్ చేసిన వెంటనే ఆటోమేటిక్‌గా రూపొందే క్యూఆర్ కోడ్‌తో కూడిన రసీదు భక్తులకు అందజేస్తున్నట్లు తెలిపారు.సాధారణ రోజుల్లో సుమారు 6 వేల బ్యాగులు, ప్రత్యేక పర్వదినాల్లో 10 వేల వరకు బ్యాగులు తిరుమలకు భద్రంగా రవాణా చేస్తున్నట్లు అధికారులు వివరించారు.అనంతరం ఈవో లగేజి కౌంటర్‌లో ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అలిపిరి ఏవిఎస్వో రమేష్ కృష్ణన్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్:శివ ప్రతాప్ శుక్లా



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మాస్వామి పుణ్యక్షేత్రాన్ని గురువారం కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు.రాష్ట్ర గవర్నర్ కు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి గవర్నర్ కు పూల మొక్కలు బహుకరించి స్వాగతం పలికారు.తొలుత రాష్ట్ర గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. వేద పండితులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి భావానీ శంకర్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గవర్నర్ ధ్వజ స్తంభం వద్ద మొక్కి స్వామి వారి అంతరాలయం లోఅర్చన పూజలు నిర్వహించారు.కార్య నిర్వాహణాధికా స్వామి వారి మెమొంటోను అందచేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త స్వామి వారి ప్రసాదాన్ని గవర్నర్ కు అందచేశారు.అనంతరం అనుబంధ దేవాలయం శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో స్పటిక లింగానికి అభిషేకం చేసిన గవర్నర్ దంపతులు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీసీ సాధికారత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండ దేవయ్య పటేల్ జన్మదిన వేడుకలు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ జన్మదిన వేడుకలను మున్నూరు కాపు నిత్యాన్న సత్ర భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు నాయకులు కొండ దేవయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ అట్టడుగు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. బీసీల హక్కుల సాధన, సంక్షేమం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానన్నారు. బీసీలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తన జన్మదినం సందర్భంగా ప్రజల కోసం అంబులెన్స్ సేవలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.అనంతరంఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జి పొలాస నరేందర్ మాట్లాడుతూ మున్నూరు కాపు సమాజ ఐక్యత కోసం కొండ దేవయ్య పటేల్ గత 20 ఏళ్లుగా సేవలు అందిస్తున్నారని అన్నారు. బీసీలు అన్ని రంగాల్లో ముందుకు రావాలన్న లక్ష్యంతో ఆయన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొప్ప దేవయ్య పటేల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గాదె స్రవంతి, బీసీ నాయకులు కూరగాయల కొమురయ్య, కూరగాయల మల్లేశం, నామాల పోషెట్టి, కొండ కనుకయ్య, మారం కుమార్, గోపు బాలరాజు, మెంగేన మనోహర్, కొరేపు నరేష్, అయిలవేని రాజేందర్, ఇల్లందుల వెంకటేష్, చింతల కోటి రామ స్వామి గౌడ్, ముద్రకొల లింబద్రి, చేను హేలపతి, అన్నారం ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## మూలా నక్షత్రం పురస్కరించుకొనిస్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం: శ్రీశైలం ఈవో

**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** మూలానక్షత్రాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు శ్రీ స్వామిఅమ్మ వార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించనున్నది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మూలా నక్షత్రం రోజులలో సర్కారి సేవగా జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.



## ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు: 16వ ఏట అడుగుపెట్టిన ప్రజా పార్టీ




అనకాపల్లి (ప్రశ్న న్యూస్) ఎలమంచిలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ 15 వసంతాలను విజయవంతంగా పూర్తి చేసుకుని, 16వ ఏట అడుగుపెట్టిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఎలమంచిలి నియోజకవర్గంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎలమంచిలి లోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో బోదుపు గోవింద్, బుద్ధపు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆ రేపుగుప్త, బెజవాడ నాగేశ్వరరావు, సర్పంచ్ కొల్లి త్రినాథ్, కౌన్సిలర్ దాసరి కుమార్,కౌన్సిలర్ డాక్టర్ త్రినాథ్, బీసీ సెల్ అధ్యక్షుడు త్రినాథ్, సేనాపతి సంధ్య రాము, కొత్తలి సర్పంచ్ మత్రి రాజు, కృష్ణాపురం సర్పంచ్ గాంధీ, దూది నరసింహమూర్తి, పులపర్తి నుంచి నూకేశ్వరరావు,4 మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు, (కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ, అరేపు గుప్త,బోదుపు గోవింద్ ఎర్రయ్య దొర, మాట్లాడుతూఅరిచేత్తో సూర్యుడిని ఆపడం ఎంత అసాధ్యమో, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఆపడం కూడా అంతే అసాధ్యం. 2029లో మళ్లీ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ అధికారంలోకి రావడం ఖాయం.
ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై, జగన్ ని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి ఇప్పటి నుంచే నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ప్రస్తుత ప్రభుత్వం దోపిడీయే ధ్యేయంగా సాగుతోంది. అక్రమంగా భూములు లాక్కోవడం, అవినీతికి పాల్పడటమే పనిగా పెట్టుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడా సరైన పరిపాలన కనిపించడం లేదు.2014లో లాగే, 2024లో కూడా తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా (సందర్భోచితంగా), ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేకపోయింది.ప్రజల పక్షాన పోరాడి 2029 ప్రజా కోర్టులో ఈ ప్రభుత్వానికి శిక్ష పడేలా చేస్తాం. ఈ కార్యక్రమంలోఎస్ ఈ సి మెంబర్లు,రాష్ట్ర పార్టీ కార్యదర్శులు,మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ లు, జడ్పిటిసి లు, జిల్లా ఒ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల పార్టీ కమిటీ సభ్యులు, , కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మహిళ ప్రజా ప్రతినిధులు, సోషల్ మీడియా కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారుగా కొలుగూరి సూర్యకిరణ్



**హుజురాబాద్ / కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారుగా కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు కొలుగూరి సూర్యకిరణ్‌ను నియమించారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వార్డు సభ్యుల హక్కులు, సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నూతనంగా నియమితులైన సూర్యకిరణ్ సంఘం కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తూ వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.అనంతరం కొలుగూరి సూర్యకిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వార్డు సభ్యులకు తగిన గౌరవం, గుర్తింపు లభించడంలేదని అన్నారు. వార్డు సభ్యుల భద్రత, సంక్షేమం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. వార్డు సభ్యులకు గౌరవ వేతనం కల్పించడంతో పాటు పదవీకాలం పూర్తైన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు అతికం రాజశేఖర్ గౌడ్‌కు, రాష్ట్ర కమిటీ సభ్యులకు సూర్యకిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## విశాఖ పశ్చిమలో జనసేన 'ఉద్యమి' ప్రభంజనం

**- చంద్రనగర్‌లో జోరుగా సభ్యత్వ నమోదు: ముఖ్య అతిథిగా పెతకం శెట్టి శ్యామ్ సుధాకర్**



**గోపాలపట్నం (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగా చేపట్టిన 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో వెల్లువలా సాగుతోంది. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు గడువును ఈ నెల 17వ తేదీ వరకు పొడిగించడంతో, క్షేత్రస్థాయిలో జనసైనికులు మరింత ఉత్సాహంగా పాలుపంచుకుంటున్నారు.విశాఖ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ దిశానిర్దేశంలో జీవీఎంసీ 89వ వార్డు అధ్యక్షురాలు పేతకం శెట్టి వేణుకుమారి ఆధ్వర్యంలో చంద్రనగర్ ప్రాంతంలో గురువారం ప్రత్యేక సభ్యత్వ నమోదు శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ జనసేన కీలక నేత, బీసీ సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు మాజీ పీఏసీ ఛైర్మన్ పెతకం శెట్టి శ్యామ్ సుధాకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ప్రతి ఇంటికీ జనసేన ఈ సందర్భంగా శ్యామ్ సుధాకర్ స్వయంగా సభ్యత్వ నమోదు ప్రక్రియను పర్యవేక్షించి, పలువురికి సభ్యత్వ కార్డులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోంది. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ 'ఉద్యమి' సభ్యత్వం తీసుకోవాలి. నియోజకవర్గంలోని ప్రతి గడపకూ జనసేన జెండాను, సిద్ధాంతాన్ని తీసుకెళ్లడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.89వ వార్డు అధ్యక్షురాలు పేతకం శెట్టి వేణుకుమారి మాట్లాడుతూ.. జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై మహిళలు, యువత స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభపరిణామమని కొనియాడారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి పార్టీ ఆశయాలను వివరిస్తున్నామని, 17వ తేదీలోపు చంద్రనగర్ ప్రాంతంలో వంద శాతం సభ్యత్వాలు పూర్తి చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా ప్రెసిడెంట్ మహాలక్ష్మి, యూత్ ప్రెసిడెంట్ వంశీ, వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ చింటూ , స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని సభ్యత్వాలు తీసుకోవడంతో చంద్రనగర్ ప్రాంతం జనసేన జెండాలతో సందడిగా మారింది. సభ్యత్వాల కోసం 9100331234 నంబర్‌ను సంప్రదించాలని నేతలు సూచించారు.

# కొబ్బరి బొండం.. బాటిల్లో వ్యాపారం

## - కొబ్బరి బొండం బంగారమా.?

- ఎండాకాలంలో ఆరోగ్యం పేరుతో జరుగుతున్న 'కొబ్బరి దందా'
- హైదరాబాద్‌లో ఒక్క బొండం రూ..50.. లీటరు నీరు రూ.150
- రైతుకు లాభం తక్కువ - మధ్యవర్తులకు జేబుల్లోకి ఎక్కువ
- కొబ్బరి బొండల వ్యాపారులపై ప్రభుత్వ నియంత్రణ ఉండదా.?

**(గౌటి బాల సాయి తిలక్ - ప్రశ్న న్యూస్)**





**ఎండాకాలం మొదలైతే ఆరోగ్యంపై చర్చ మొదలవుతుంది. డాక్టర్లు, పోషకాహార నిపుణులు ఎక్కువగా సూచించే సహజ పానీయం కొబ్బరి బొండం నీరు. శరీరానికి చల్లదనం, డీహైడ్రేషన్ నివారణ, సహజ ఎలక్ట్రోలైట్లు ఇవన్నీ ఉన్నాయనే కారణంతో వేసవిలో కొబ్బరి బొండాలకు భారీ డిమాండ్ ఉంటుంది. కానీ ఆరోగ్యం కోసం తాగాల్సిన ఈ సహజ పానీయం ఇప్పుడు 'ఆరోగ్య పానీయం' కంటే 'ఆడంబర పానీయం'గా మారుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో కొబ్బరి బొండాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఒక మంచి బొండం ధర 50 రూపాయిలు. కొన్ని ప్రాంతాల్లో 60 రూపాయిలు కూడా పడుతుంది. ఒక లీటరు కొబ్బరి నీరు అయితే 120-150 రూపాయిలు వరకు పలుకుతోంది.**

### ఇది సహజ మార్కెట్ వ్యవస్థనా.? లేక కొబ్బరి బొండాల పేరుతో కొత్త దందానా.?

ఈ ప్రశ్న ఇప్పుడు వినియోగదారులలో బలంగా వినిపిస్తోంది. రైతు పొలంలో ధర ఎంత? ఈ దందాను అర్థం చేసుకోవాలంటే ముందుగా రైతు దగ్గర ధర ఎంత ఉందో తెలుసుకోవాలి. దక్షిణ భారతదేశంలో కొబ్బరి ఎక్కువగా పండే రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక ఈ ప్రాంతాల్లో రైతులు బొండం కొబ్బరిని పెద్ద మొత్తంలో అమ్ముతారు.

### సాధారణంగా రైతు పొలంలో ఒక బొండం ధర

8 - 15 రూపాయిలు మాత్రమే పడుతుంది. కొన్నిసార్లు పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తే 6 - 10 రూపాయిల వరకే కూడా లభిస్తుంది. అంటే రైతు నుంచి నగరానికి వచ్చే వరకు ధర మూడు నుంచి ఐదు రెట్లు పెరుగుతోంది. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది.

### రైతు నుంచి నగరానికి ప్రయాణం

కొబ్బరి బొండం రైతు నుంచి వినియోగదారుడి చేతిలో పడే వరకు ఇది చాలా దశలు దాటుతుంది. సాధారణంగా వ్యవస్థ రైతు నుండి మొదలై గ్రామ మధ్యవర్తి, హోల్‌సేల్ మార్కెట్, ట్రాన్స్‌పోర్ట్, నగర హోల్‌సేలర్, రోడ్డు వ్యాపారి చివరిగా వినియోగదారుడు, ఇలా ప్రతి దశలో ధర పెరుగుతూ వస్తుంది. ఉదాహరణగా రైతు వద్ద రూ.10, గ్రామ మధ్యవర్తి వద్ద రూ.15, హోల్‌సేల్ మార్కెట్ వద్ద రూ.20, నగర హోల్‌సేలర్ వద్ద రూ.25-రూ.30, రోడ్డు వ్యాపారి దగ్గర రూ.50-రూ.60 పడుతుంది. ఇది మార్కెట్ వ్యవస్థలో సహజమైన పెరుగుదల అయినా ఇది అవసరానికి మించి పెరుగుతోందా.? అన్నది అసలు ప్రశ్న.

### హైదరాబాద్‌లో పరిస్థితి - లీటరు కొబ్బరి నీరు 150!

హైదరాబాద్ నగరంలో వేసవి కాలంలో ప్రతి ప్రధాన రహదారిలో కొబ్బరి బొండం స్టాళ్లు కనిపిస్తాయి. ప్రత్యేకంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, కోఠి, అమీర్‌పేట్ వంటి ప్రాంతాల్లో ధరలు ఎక్కువగా ఉంటాయి. ఇక్కడ సాధారణంగా ధరలు రూ.40 - రూ.60 పలుకుంటుంది కొన్ని చోట్ల అయితే పెద్ద బొండం పేరుతో రూ.70 కూడా తీసుకుంటున్నారు. ఇంకో కొత్త ట్రెండ్ ఏమిటంటే కొబ్బరి నీటిని బాటిళ్లలో అమ్మడం. దాదాపు నగరంలో కనిపించే ప్రతి కొబ్బరి బొండం స్టాళ్ల దగ్గర ఇదే పరిస్థితి ఇది ఒక నయా ట్రెండ్, ఒక బొండం నుంచి వచ్చే నీరు సగటున 250 ఎంఎల్ వస్తుంది అంటే ఒక లీటరు చేయాలంటే 3-4 బొండాలు అవసరం. అది రూ.150కి అమ్మితే వినియోగదారుడికి పెద్ద ధరే మరి.

### నిజంగా అంత ఖర్చు అవుతుందా.?

ఒక చిన్న లెక్క చూద్దాం. ఒక రోజు ఒక స్టాల్ 200 బొండాలు అమ్ముతుందని అనుకుందాం. కొనుగోలు ధర రూ.25 × 200 = రూ.5000, అమ్మకం ధర రూ.50 × 200 = రూ.10000, అంటే రోజుకు రూ.5000 మార్జిన్, ఖర్చులు తీసేస్తే కూడా రోజుకు రూ.2000-రూ.3000 లాభం రావచ్చు. అంటే కొబ్బరి బొండం వ్యాపారం చిన్నదే అయినా ఇది పూర్తిగా లాభదాయకమైన వ్యాపారమే.

### వినియోగదారుల ఆవేదన, వేసవిలో డిమాండ్ పెరుగుదల

కొబ్బరి బోండ ధరపై వినియోగదారులు మాత్రం వాపోతున్నారు, ఇది సహజ పానీయం, పేదవాళ్లు కూడా తాగగలిగేలా ఉండాలంటున్నారు. ఒక బొండం ధర రూ.50 అంటే ఒక కూలీ పని చేసుకునేవాడికి అది ఖరీదైన పానీయం అవుతుంది. కొబ్బరి బొండం ధర పెరగడానికి ఒక ప్రధాన కారణం వేసవిలో డిమాండ్ పెరగడం మార్చి నుంచి జూన్ వరకు కొబ్బరి నీరు ఎక్కువగా తాగుతారు. ఈ సమయంలో డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్, అలసట ఇవన్నీ తగ్గించడానికి ప్రజలు కొబ్బరి నీరు తాగుతారు. ఈ డిమాండ్‌ను ఉపయోగించుకుని కొంతమంది వ్యాపారులు ధరలు పెంచుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

### మధ్యవర్తుల పాత్ర - రైతుల ఆవేదన

కొబ్బరిబొండ వ్యాపారంలో మధ్యవర్తులకు అత్యంత లాభం రైతు నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, నగర మార్కెట్‌లో ఎక్కువ ధరకు అమ్ముతారు. రైతుకు పెద్ద లాభం ఉండదని వాపోతున్నారు, "మేము బొండం రూ.10కి అమ్మితే నగరంలో రూ.50కి అమ్ముతున్నారు. ఆ లాభం మాకు రావడం లేదన్నది రైతుల మాట. ఇది వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న పెద్ద సమస్య.

### ప్రభుత్వ నియంత్రణ ఉందా.?

కొబ్బరి బొండం ధరలపై ప్రత్యేకంగా ప్రభుత్వం నియంత్రణ లేదు. ఇది ఫ్రీ మార్కెట్ అంటే వ్యాపారి ఎంతకు అమ్మాలనుకుంటే అంతకు అమ్మవచ్చు.

కానీ "అత్యవసర పానీయాలపై కనీస నియంత్రణ ఉండాలన్నది వినియోగదారులు నుండి వస్తున్నా వాదన, కొబ్బరి బోండాలతో పోలిస్తే నిమ్మరసం, బెల్లం నీరు, చల్లని పానకాలు రేట్లు తక్కువే అందుకే ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకుంటున్నారు, దీనితో ఆరోగ్య సమస్యలు ఎక్కువ వస్తున్నాయి. కొబ్బరి నీళ్లు ఆరోగ్యకరమైనవి కాబ్బట్టి రేట్లు కూడా ఎక్కువగానే అమ్ముతున్నారు, కానీ వీటితో పాటు అధిక లాభాల ఆశ కూడా ఒక కారణం అని వినియోగదారులు అంటున్నారు.

### కొబ్బరి బొండం - ఆరోగ్యమా.? వ్యాపారమా.?

కొబ్బరి బొండం ప్రకృతి ఇచ్చిన అమూల్యమైన పానీయం. అది ఆరోగ్యానికి మంచిది. కానీ అదే పానీయం అధిక ధరల వ్యాపారంగా మారితే అది సామాన్యుడికి అందని ద్రాక్షగా మారుతుంది. రైతుకు సరైన ధర వినియోగదారుడికి న్యాయమైన ధర, ఈ రెండు మధ్య సమతుల్యత ఉంటేనే కొబ్బరి బొండం నిజమైన ఆరోగ్య పానీయం అవుతుంది. లేకపోతే "కొబ్బరి బొండం నీరు కాదు.. నగరాల్లో ఇప్పుడు బంగారం.

# తార్నాక సర్కిల్‌లో ఇదేం వ్యవహారం.?

- సీజ్ చేసిన అక్రమ నిర్మాణం ఫోటోలు మాయం
- అధికారులపై అనుమానాల మబ్బులు
- రాజకీయ వత్తిడి అంటూ అధికారుల డబుల్ గేమ్
- కాగితాలకే పరిమితమైన మున్సిపల్ చట్టం






**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ అధికారులు చెబుతున్నా, స్థానికంగా జరుగుతున్న పరిస్థితులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాజాగా తార్నాక సర్కిల్ పరిధిలో జరిగిన ఒక ఘటన ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. తార్నాక సర్కిల్ పరిధిలో భారీగా నిర్మాణం చేపట్టిన ఒక భవనాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేసినట్లు స్థానికుల సమాచారం. అయితే సీజ్ చేసిన తర్వాత తీసిన ఫోటోలు బయటికి ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. సాధారణంగా ఏ అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేసినా అధికారులు ఫోటోలు తీసి రికార్డుల్లో నమోదు చేస్తారు. మీడియాకు కూడా సమాచారం అందిస్తారు. కానీ ఈ ఘటనలో మాత్రం ఫోటోలు బయటకు రాకపోవడం వెనుక ఏదైనా అంతర్గత ఆర్థిక ఒప్పందం జరిగిందా.? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం మొదట అధికారులు నిర్మాణాన్ని సీజ్ చేసి బోర్డులు కూడా పెట్టినట్లు చెబుతున్నారు. కానీ కొద్ది నిమిషాలకే ఆ సీజ్ గుర్తులు అధికారుల ముందే బిల్డర్ తొలగించి పనులు మళ్లీ ప్రారంభమయ్యాయన్న గుసగుసలు బయటకు వస్తోంది. "సీజ్ చేశారు అంటారు తర్వాత అధికారులే తీసేశారు అంటున్నారు" అని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై టౌన్ ప్లానింగ్ అధికారులను అడిగితే సరైన సమాధానం రావడం లేదని తెలుస్తోంది. సీజ్ ఫోటోలు ఇవ్వాలని అడిగినా ఏసిపి స్థాయి ఇవ్వలేదని, డిప్యూటీ కమిషనర్‌ను సంప్రదించినా అక్కడ కూడా స్పందన లేదని టిఆర్ఎస్ పార్టీ గెటప్ హైదరాబాద్ జాయింట్ సెక్రెటరీ మంత్రి వినోద్ ఆరోపించారు. దీంతో "అంతా ఒకటేనా.? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణం సీజ్ చేసిన ఫోటోలు లేకుండా ఫైల్ ఎలా క్లోజ్ చేస్తారు.? సీజ్ చేసినట్లు ఆధారాలు లేకుండా చర్యలు తీసుకున్నామని ఎలా చెబుతారు.? అనే ప్రశ్నలు ఇప్పుడు ముందుకు వస్తున్నాయి. రికార్డుల్లో సీజ్ చేసి వాస్తవానికి నిర్మాణ పనులు కొనసాగుతూ ప్రారంభానికి సిద్ధమవుంది. ఈ పుణ్యమంతా మున్సిపల్ అధికారులదే అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. తార్నాక సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నిర్మాణాల వెనుక టౌన్ ప్లానింగ్ అధికారులే సహకరిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. రాజకీయ నాయకుల మంటూ అక్రమాలు చేస్తున్నారని కొందరు అంటున్నారు. టీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ, మంత్రి వినోద్ అక్రమ నిర్మాణాలపై అధికారులను ప్రశ్నిస్తున్న అధికారులు మౌనంగా ఉండడం విడ్డూరని కలిగిస్తుంది. ఇంత పెద్ద అక్రమ నిర్మాణం వెనుక భారీగా నగదు చేతి మార్పిడి జరిగిందా.? సీజ్ చేసినట్లు చూపించి తర్వాత ఫైల్ మూసివేయడానికి ప్రయత్నిస్తున్నారా.? లేకపోతే ఎవరి రాజకీయ ఒత్తిడితో ఈ వ్యవహారం నిశ్శబ్దంగా కొనసాగుతోంది.? ఈ అంశంపై జిహెచ్ఎంసి కమిషనర్, ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయిలో విజిలెన్స్ విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సీజ్ చేసిన నిర్మాణానికి సంబంధించిన ఫోటోలు, రికార్డులు, ఫైళ్ల వివరాలు ప్రజలకు వెల్లడించాలని మంత్రి వినోద్ కోరుతున్నారు. లేదంటే తార్నాక సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల వెనుక పెద్ద డబ్బుల దందా జరుగుతోందన్న అనుమానం మరింత బలపడే అవకాశముందని మంత్రి వినోద్ ఆరోపించారు. దీనిపై జోనల్ కమిషనర్ ఎలా స్పందిస్తారో లేచి చూడాలి.

# హైదరాబాద్‌లో కల్తీ పెరుగు దందా

**- 2,500 కిలోలు స్వాధీనం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో కల్తీ రాయుళ్ల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఇప్పటికే కల్తీ నెయ్యి వార్తలు కలకలం రేపగా, తాజాగా అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ ఎత్తున కల్తీ పెరుగు నిల్వలను అధికారులు పట్టుకున్నారు. సుమారు 2,500 కిలోల కల్తీ పెరుగును స్వాధీనం చేసుకున్నారు. పాలలో కాస్టిక్ సోడాను వినియోగించి ఈ కల్తీ పెరుగును తయారు చేస్తున్నట్లు తనిఖీల్లో అధికారులు గుర్తించారు. అంబర్‌పేట పోలీసులు, ఖైరతాబాద్ టాస్క్‌ఫోర్స్, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు కలిసి తనిఖీలు చేపట్టారు. శాంపిళ్లను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు. వేడి పాలలో కాస్టిక్ సోడాను వేస్తే అది పెరుగుగా మారుతుంది. ఈ పెరుగును తింటే అనారోగ్యానికి గురవుతారని సంబంధిత అధికారులు వెల్లడించారు. కల్తీ పెరుగు గురించి సమాచారం రాగానే అధికారులు గోడౌన్‌పై దాడి చేశారు. ఈ పెరుగును వివిధ హోటళ్లు, ఫంక్షన్‌లకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

# లారీ ఎక్కి వెళ్లి కృష్ణ సినిమాలు చూసేవాడిని

**- అల్లు సినిమాస్ ప్రారంభోత్సవం సందర్భంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్య**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కోకాపేట్ లో అల్లు సినిమాస్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఆ తర్వాత స్క్రీన్లను పరిశీలించారు. అంతకుముందు అల్లు రామలింగయ్య విగ్రహానికి సీఎం నివాళులు అర్పించారు. ఈ ప్రారంభోత్సవంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, టీఎఫ్ డీసీ చైర్మన్ దిల్ రాజు సహా పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. అల్లు అర్జున్ అల్లు సినిమాస్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. "దేశంలో సినిమాకు గొప్ప పేరు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అల్లు కుటుంబాన్ని అభినందిస్తున్నా. నేను సినిమా అభిమానిని. సినిమా సాంకేతికంగా వేగంగా ముందుకు వెళుతుంది. ప్రేక్షకులని కట్టిపడేసే సినిమాలు ఇప్పుడు వస్తున్నాయి. బాహుబలి, కల్కి, అరుంధతి, ఆర్ఆర్ఆర్ లాంటి సినిమాలు అత్యున్నత సాంకేతిక విలువలతో వచ్చాయి. ఎన్టీఆర్, అక్కినేని నాగేశ్వర్ రావు తెలుగు సినిమాను హైదరాబాద్ తీసుకొచ్చారు" అని అన్నారు. "కృష్ణ సినిమాలో అడ్వెంచర్స్ చేసారు. నేను కృష్ణ అభిమానిని. లారీ ఎక్కి వనపర్తికి వెళ్లి నేను సినిమాలు చేసే వాడిని. కృష్ణ ఏడాదికి 15 సినిమాలు చేసేవారు. ఇప్పుడు ఐదారేళ్లకు ఒక సినిమా చేస్తున్నాను. సినిమా సమాజాన్ని ప్రభావితం చేస్తుంది. సినిమాను పరిశ్రమగా గుర్తించి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. ఐటీ , ఫార్మాతో పాటు సినిమా పరిశ్రమ గొప్ప స్థాయికి తీసుకు వెళ్తాం. తెలుగు సినిమాకు కోలీవుడ్, శాండిల్ వుడ్, బాలివుడ్ పోటీ కాదు. హాలీవుడ్ సినిమాలు ఇక్కడ చిత్రీకరించాలి" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణానగర్ నుంచి గొప్ప సినిమాలు తీసే అనేక మంది సాంకేతిక నిపుణులు, కళాకారులు వస్తున్నారు. సినిమా పరిశ్రమ పెరగడానికి మా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. మన సినిమాలు హాలీవుడ్ కు వెళ్లాలి. భాష అడ్డంకి కాదు ఇప్పుడు. టాలెంట్ మాత్రమే ఇప్పుడు కనిపిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## క్రికెట్ స్కాం.. ఫరూక్ అబ్దుల్లాపై

# నాన్ బెయిలబుల్ వారెంట్

**- క్రికెట్ నిధుల దుర్వినియోగంపై సీబీఐ గతంలోనే ఛార్జిషీట్ దాఖలు**



**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్)** జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లాకు శ్రీనగర్ కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ (జేకేసీఏ) నిధుల దుర్వినియోగం కేసులో ఆయనపై గురువారం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. ఈ కేసు విచారణలో భాగంగా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఫరూక్ అబ్దుల్లా దాఖలు చేసిన పిటిషన్‌ను శ్రీనగర్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు తిరస్కరించింది. తక్షణమే ఆయనపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను మార్చి 30వ తేదీకి వాయిదా వేసింది. జేకేసీఏలో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఈ కేసులో నిందితులపై అభియోగాల నమోదు ప్రక్రియ కోసం గురువారం కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగానే న్యాయస్థానం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది. జేకేసీఏ అధ్యక్షుడిగా ఫరూక్ అబ్దుల్లా ఉన్న సమయంలో క్రికెట్ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను పక్కదారి పట్టించారని, భారీగా దుర్వినియోగం జరిగిందని ప్రధాన ఆరోపణగా ఉంది. ఈ కుంభకోణంపై ఇప్పటికే దర్యాప్తు చేపట్టిన కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), ఫరూక్ అబ్దుల్లాతో పాటు పలువురిపై రణబీర్ పీనల్ కోడ్ (ఆర్‌పీసీ)లోని సెక్షన్ 120-బి (కుట్ర), 406 (విశ్వాసఘాతుకం), 409 (ప్రభుత్వ ఉద్యోగిగా నిధుల దుర్వినియోగం) కింద ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఫరూక్ అబ్దుల్లాతో పాటు జేకేసీఏ మాజీ అధికారులు అహ్సన్ అహ్మద్ మీర్జా, మహ్మద్ సలీం ఖాన్, బషీర్ అహ్మద్ మిస్గర్‌లను కూడా సీబీఐ నిందితులుగా చేర్చింది. కోట్లాది రూపాయల నిధులు పక్కదారి పట్టినట్టు దర్యాప్తులో తేలిందని సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. చాలాకాలంగా కొనసాగుతున్న ఈ కేసులో, తాజా కోర్టు ఆదేశాలతో విచారణ ప్రక్రియ వేగవంతం కానుంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588